తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
సోమవారం
05 మే 2026
పేజీలు : 8
Follow :

## ధాన్యం కొనుగోళ్లపై మంత్రి 'ఉత్తమ్' సమీక్ష

- రైతులకు ఇబ్బందులు లేకుండా యాసంగి ధాన్యం కొనుగోలు చేపట్టాలి
- రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- అకాల వర్షాల నేపథ్యంలో రక్షణ చర్యలు కట్టుదిట్టం
- మే చివరికల్లా 80% కొనుగోళ్లు పూర్తి చేయాలి



**పెద్దపల్లి,మే 04(జనంసాక్షి) :**
రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా యాసంగి వరి ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలి అధికారులను ఆదేశించారు. సోమవారం హైదరాబాద్‌లోని రాష్ట్ర సచివాలయం నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పౌర సరఫరాల శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వాకిటి శ్రీహరి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ కుమార్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు, పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, రవాణా శాఖ కమిషనర్ ఇలంబర్తిలి పాల్గొన్నారు.జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్‌లో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో సంబంధిత శాఖల అధికారులతో కలిసి లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షలి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూలి రాష్ట్రంలో అకాల వర్షాలు కురుస్తున్నందున కొనుగోలు కేంద్రాలలో తగిన రక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. టార్పాలిన్ కవర్లు సమృద్ధిగా అందుబాటులో ఉంచాలని, రైతులు తమ ధాన్యాన్ని ఎత్తైన ప్రదేశాల్లో నిల్వ చేసుకోవాలని సూచించారు.గాలులకు కవర్లు ఎగిరిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. వాతావరణ శాఖ హెచ్చరికలను రైతులకు వెంటనే తెలియజేయాలని అధికారులకు సూచించారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు త్రాగునీరు, షామియానాలు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు వంటి సౌకర్యాలు కల్పించాలని, మిగతా 7లో



## ప్రజావాణి లో ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

**నిజామాబాద్ అర్బన్ మే 04 (జనంసాక్షి):**
ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 103 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, డీఆర్డీఓ సాయన్న, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, డీపీఓ శ్రీనివాస్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ త్వరగా పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కాగా, సబ్ కలెక్టర్, ఆర్డీఓల నేతృత్వంలో డివిజన్ స్థాయిలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత డివిజన్ పరిధిలోని తహసీల్దార్ లు పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గోదావరిఖని జనరల్ ఆసుపత్రి సేవలు మెరుగుపరచాలి
### కలెక్టర్ కోయ శ్రీహర్ష



**పెద్దపల్లి,మే 04(జనంసాక్షి) :**
గోదావరిఖని జనరల్ ఆసుపత్రి సేవలను మరింత మెరుగుపరచాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లా డుతూ, ఆసుపత్రిలో పిల్లల విభాగానికి సంబంధించిన ఓపీ, ఐపీ సేవలను బలోపేతం చేయాలని ఆదేశించారు. అవసరమైతే అదనంగా పీడియాట్రిక్ వైద్యులను నియమించు కోవాలని సూచించారు. ఈఎన్టీ వైద్యుడిని కాంట్రాక్ట్ ప్రాతిపదికన నియమించి ఆసుపత్రిలో శస్త్రచికిత్సలు త్వరితగతిన ప్రారంభించాల్సిందిగా పేర్కొన్నారు.ఆసుపత్రి అభివృద్ధి పనులను నిర్ణీత గడువుల్లో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో డాక్టర్.కృపాబాయి, డాక్టర్. శిరిష, డాక్టర్.రాజు,తదితరులు పాల్గొన్నారు.

## విధులకు గైర్హాజరైన రికార్డ్ అసిస్టెంట్ సస్పెన్షన్
### కలెక్టర్ కోయ శ్రీ హర్ష




**పెద్దపల్లి,మే 04 (జనంసాక్షి) :**
పెద్దపల్లి జిల్లా క మా న్ పూ ర్ మండల తహసీల్దార్ కార్యాలయంలో రికార్డ్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న శ్రీ కె. చిరంజీవిని సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఉత్తర్వులు జారీ చేశారు.కె. చిరంజీవి విధులకు గైర్హాజరు కావడంతో పాటు, ఫోన్ కాల్స్‌కు స్పందించకపోవడం, వివరణ కోరుతూ జారీ చేసిన మెమోలను స్వీకరించకపోవడం గమనార్హమని కలెక్టర్ తెలిపారు.ఈ విషయంపై కమాన్‌పూర్ తహసీల్దార్ నివేదిక అందడంతో, సంబంధిత ఉద్యోగిపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉన్నట్లు గుర్తించినట్లు పేర్కొన్నారు.అందుబాటులో ఉన్న సమా చారం ఆధారంగా, శాఖాపరమైన విచారణ చేపట్ట నున్న నేపథ్యంలో, ఎ.పి. సివిల్ సర్వీసెస్ (సీసీఏ) నిబంధనల ప్రకారం శ్రీ కె. చిరంజీవిని సస్పెండ్ చేస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేసినట్లు కలెక్టర్ వెల్లడిం చారు. సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేసిన తేదీ నుండి అమల్లో ఉంటాయని, విచారణ పూర్తయ్యే వరకు కొనసాగుతాయని తెలిపారు. సస్పెన్షన్ కాలంలో సంబంధిత ఉద్యోగి ముందస్తు అనుమతి లేకుండా హెడ్‌క్వార్టర్స్‌ను వీడరాదని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## రైతులు లాభసాటి పంటలపై దృష్టి సారించాలి
### ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయ రమణారావు

**సుల్తానాబాద్,మే 04(జనంసాక్షి) :**
రైతులు కేవలం వరి పంటను మాత్రమే సాగు చేయకుండా,లాభసాటి పంటలపై దృష్టి పారించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు రైతులకు సూచించారు. సోమవారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం లో భాగంగా, సుల్తానాబాద్ మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు వారోత్సవ కార్యక్రమం కనుకుల రైతు వేదిక లో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, పెద్దపల్లి చింతకుంట విజయ రమణ రావు, ముఖ్య అతిథిగా హాజరై రైతులనుద్దేశించి,మాట్లాడుతూ, ప్రస్తుత వ్యవసాయ పరిస్థితుల దృష్ట్యా వ్యవసాయం లో పంటమార్పిడి పద్ధతిని అవలంబించి, కేవలం వరి పంట మాత్రమే కాకుండా ఇతర లాభసాటి పంటలైన ఆయిల్ పామ్ పప్పు ధాన్యాల పంటలను పండించడం ద్వారా అధిక లాభాలు పొందటంతో పాటు భూసారాన్ని కాపాడుకోవచ్చునని రైతులకు వివరించారు.జిల్లా వ్యవసాయ అధికారి, బి. శ్రీనివాస్ మాట్లాడుతూ, వరి కోసిన తర్వాత కొయ్యకళ్ళు కలబెట్టడం ద్వారా భూమిలో ఉండే సూక్ష్మ జీవులు చనిపోవడం ద్వారా భూసారం కోల్పోవునని,కొయ్యకళ్ళు కాల్చకుండా దున్నుకోవాలని వివరించారు.కృషి విజ్ఞాన కేంద్రం, రామగిరిఖిల్ల వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ వెంకన్న మాట్లాడుతూ, సిఫారసు చేసిన మోతాదులో ఎరువులను వాడాలని, భాస్వరం ఎరువులను పై పాటుగా వాడకూడదని, అలా వాడినట్లయితే భాస్వరం ఎరువు భూమిలో నిక్షేపమై జింకు లోపం వచ్చునని వివరించారు.ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాశరావు,జిల్లా ఉద్యాన శాఖ అధికారులు, మండల వ్యవసాయ అధికారి ణ్ణి,పైడితల్లి,ఏఈఓ రాజు,గ్రామ సర్పంచులు కర్రె కవిత కుమార్, పోదాటి సాయికిరణ్, చిలుక సతీష్,ధన్నాయక్ శ్రీనివాసరావు,రైతులు పాల్గొన్నారు.



## అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి:కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి,మే 04 (జనంసాక్షి) :**
అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.పెద్దపల్లి మండలం బండారిగుంట గ్రామానికి చెందిన సుధాకర్ రవీందర్, శోభన్ తమకు గ్రామ శివారు సర్వేనెంబర్ 556 లోని ఎకరం 22 గుంటల భూమి ఉందని దీనిని కొందరు అక్రమంగా దొంగ పట్టా చేయించుకున్నారని దీనిని పరిశీలించి ఆ పట్టా రద్దు చేసి మా పేరును విరాసిత్ చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా డీ విభాగం పర్యవేక్షకులకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి గ్రామానికి చెందిన ఎం రాఘవరెడ్డి తనకు అన్నం పెట్టకుండా మిగతా4లో

# గోపాల్ పల్లి గ్రామంలో అభివృద్ధి పనులకు భూమి పూజ



**ముస్తాబాద్ మే 04 (జనం సాక్షి)** ముస్తాబాద్ మండలం గోపాల్ పల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ సునీత గురు బాబు ఆధ్వర్యంలో సిసి ,రోడ్డుకు, బిట్ రోడ్డుకు భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా సిరిసిల్ల ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ గోపాల్ పల్లి గ్రామంలో కోటి ఐదు లక్షల సిసి రోడ్, బీట్ రోడ్డు లకు. కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేయడం జరిగింది. ఈ పనులను ఆరు నెలలోపు పూర్తి చేయాలని ప్రభుత్వం యొక్క ఆదేశాలు . ప్రకారం కాంట్రాక్టు రామారావు  పూర్తి చేస్తామని మాట ఇవ్వడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదల ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లును నిర్మించడం జరుగుతుంది. గ్రామీణ ప్రాంతాలను మరింత అభివృద్ధి చేయాలని ఒక సంకల్పంతో ప్రభుత్వ ముందుకు పోతుంది. గోపాల్ పల్లి గ్రామం నామాపూర్ లో ఉండేది ఇప్పుడు సపరేట్ గ్రామపంచాయతీ ఏర్పడ్డది కాబట్టి ఈ యొక్క గ్రామాన్ని కీ ప్రతి గల్లీకి ప్రతి వార్డుకు సిసి రోడ్లు తాగునీటి సమస్య లేకుండా వ్యవసాయానికి ప్రతి గుంటకు నీరు అందించే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుంది ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు. సన్నపు బియ్యం. ఉచిత కరెంటు. ఉచిత బస్సు సౌకర్యం .ఇందిరమ్మ నిరుపేదల కోసం పోరాడే కాంగ్రెస్ పార్టీకే ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పోతుగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి రాణి నర్సింలు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి, మాజీ ఎంపిటిసిలు గజ్జల రాజు, గుండెలు శ్రీనివాస్ గౌడ్, కొండం రాజీ రెడ్డి, మాజీ సర్పంచ్ నరేష్, బొందుగుల దేవి రెడ్డి, ముస్తాబాద్ ఉప సర్పంచ్ తాళ్ల విజయ్ రెడ్డి, నామాపూర్ ఉపసర్పంచ్ కుమార్, మామిళ్ల ఆంజనేయులు, గోపాల్ పల్లి ఉప సర్పంచ్ వేణు, పంచాయతీ పాలకవర్గం, కార్యదర్శి రాజు, జిపిఓ, గ్రామస్తులు పాల్గొన్నారు

# రచయిత పెద్దింటికి మరో కథా పురస్కారం



**సిరిసిల్ల టౌన్ మే 4 (జనం సాక్షి)** రాజన్న సిరిసిల్ల జిల్లా భీముని మల్లారెడ్డిపేటకు చెందిన ప్రముఖ  సినీ కథా రచయిత పెద్దింటి అశోక్ కుమార్‌కు ఎస్,జీ,ఫౌండేషన్ కథా పురస్కారం లభించింది. ఈ విషయాన్ని ఫౌండేషన్ చైర్మన్ పి. శ్రీనివాస్ గౌడ్ వెల్లడించారు. ఈ నెల చివరి వారంలో హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో జరిగే కార్యక్రమంలో నగదు బహుమతితో పాటు ఈ అవార్డును అందజేస్తున్నట్లు తెలిపారు. సాహిత్య రంగంలో విశిష్ట కృషి చేసిన పెద్దింటి అశోక్ కుమార్ ఇప్పటివరకు సుమారు 300 కథలు, 7 నవలలు, 5 నాటికలు రచించారు. 12 కథా సంకలనాలను ప్రచురించి సాహిత్యప్రపంచంలో ప్రత్యేక గుర్తింపును పొందారు. అంతేకాకుండా, పది సినిమాలకు రచనలను అందించారు. ప్రస్తుతం కూడా చిత్రరంగంలో మాటలు, కథలు, పాటలు అందిస్తున్నారు. కథా సాహిత్యంలో చేసిన కృషికి గుర్తింపుగా పెద్దింటికి ఈ పురస్కారం లభించడం పట్ల పలువురు రచయితలు కవులు అభినందనలు తెలిపారు.

# అధికారులు ప్రోటోకాల్‌ను విస్మరిస్తున్నారు

## మునిసిపల్  విప్ బుర్ర మల్లికార్జున్



**సిరిసిల్ల టౌన్ మే 4 (జనం సాక్షి)** ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులను అధికారులు విస్మరిస్తూ కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కులు అందించడం సరైంది కాదని మున్సిపల్ బుర్ర మల్లికార్జున్ అన్నారు. సిరిసిల్లలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక అనే కార్యక్రమాన్ని చేపడితే నూతనంగా ఏర్పడిన సిరిసిల్ల మున్సిపల్ పాలకవర్గం కార్యక్రమాలకు అనుగుణంగా పనిచేయడం జరిగిందని వివరించారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం  అధికారాలను దుర్వినియోగం చేస్తూ ప్రజా ప్రతినిధులను పిలుస్తూ అవమానపరిచే కార్యక్రమానికి తెరలేపిందన్నారు. శనివారం రోజు అధికారులు నియోజకవర్గస్థాయి సమావేశం అని పిలిచి కౌన్సిలర్ల ముందే జిల్లా కలెక్టర్ కల్యాణ లక్ష్మి లబ్ధిదారులకు  కౌన్సిలర్లను వేదికపైకి పిలవకుండానే చెక్కులను అందించడం ఎంతవరకు సబబు అని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ ఫలాలను ప్రజాప్రతినిధులచే అందించకుండా, రెవెన్యూ అధికారులు లబ్ధిదారులకు నేరుగా ఫోన్ చేసి వారికి అందించడం అనేది ప్రోటోకాల్ ను విస్మరించడమేనని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి అధికారులు కొమ్ముకాస్తూ ప్రజాప్రతినిధులను ఎందుకు ఇబ్బందులకు గురి చేస్తున్నారని ప్రశ్నించారు. అధికారులు రాజ్యాంగబద్ధంగా వ్యవహరించకుండా కొంతమంది ప్రజాప్రతినిధుల కాస్తున్నారని విమర్శించారు. ప్రోటోకాల్ ను విస్మరిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, బి, ఆర్,ఎస్ నాయకులు ఎలుక వెంకటేశం, బూర బాబు, మొగిలి నాగరాజు, గుండ్లపల్లి పూర్ణచందర్, రిక్కు మల్లె సంపత్, లింగంపల్లి సత్యనారాయణ, దూడం శ్రీనివాస్, పాసి కంటి లవర్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్‌లో విద్యుత్ భద్రత వారోత్సవాలు



**కరీంనగర్ టౌన్, మే 4 ( జన సాక్షి)** విద్యుత్ భద్రతపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు మే 1 నుండి 7 వరకు నిర్వహిస్తున్న విద్యుత్ భద్రత వారోత్సవాలు సర్కిల్ వ్యాప్తంగా ఘనంగా కొనసాగుతున్నాయని సూపరింటెండింగ్ ఇంజనీర్ ఆర్. రవీందర్ తెలిపారు. జీరో ప్రమాదాల లక్ష్యంతో ఈ కార్యక్రమాలు చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. గ్రామాలు, కాలనీలు, వ్యవసాయ ప్రాంతాల్లో అధికారులు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ వాల్ పోస్టర్లు, కరపత్రాల ద్వారా ప్రజలకు సూచనలు అందిస్తున్నారు. గృహ వినియోగదారులు, ముఖ్యంగా రైతులు విద్యుత్ వినియోగంలో అప్రమత్తంగా ఉండాలని ఎస్ ఈ సూచించారు. వర్షాల సమయంలో తడిసిన విద్యుత్ పరికరాలను తాకరాదని, తెగిపోయిన లేదా వేలాడుతున్న తీగల నుండి దూరంగా ఉండాలని హెచ్చరించారు. వ్యవసాయ మోటార్లు, పంపుసెట్లు సరైన ఎర్తింగ్‌తో ఉండాలని, విద్యుత్ పనులను అర్హత కలిగిన ఎలక్ట్రిషియన్ ద్వారానే చేయించుకోవాలని సూచించారు. అదేవిధంగా, ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద పనులు చేయరాదని, కరెంట్ షాక్ తగిలిన వ్యక్తిని నేరుగా తాకకుండా జాగ్రత్తలు పాటించాలని చెప్పారు. నాసిరకం వైరింగ్, నాణ్యతలేని పరికరాల వాడకం ప్రమాదాలకు కారణమవుతుందని పేర్కొన్నారు. విద్యుత్ సంబంధిత సమస్యల కోసం టోల్ ఫ్రీ నంబర్ 1912ను సంప్రదించాలని అధికారులు తెలిపారు.

## రియంబర్స్మెంట్ పథకం పాత విధానమే కొనసాగాలి



**కథలాపూర్ మే 4(జనం సాక్షి )** ఫీజు రీఎంబర్స్ మెంట్ పథకం లో పాత విధానాన్నే కొనసాగించాలి,కథలాపూర్ మండలం భూషణరావుపేట గ్రామ సర్పంచ్ బద్దం మహేందర్ రెడ్డి, మండల కేంద్రం లో విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ కొత్త గా విద్యార్థులే ఫీజులు చెల్లించాలి తరువాత విద్యార్థుల కాతాల్లో ప్రభుత్వం డబ్బులు జమ చేస్తుంది అనడం ఈ పథకాన్ని నీరుగార్చేందుకు పన్నిన కుట్రలో భాగమే తప్ప ఇంకోటి కాదు, ప్రభుత్వం ఇప్పుడికైనా కళ్ళు తెరిచి నిరు పేద విద్యార్థులను ఉన్నత చదువులకు దూరం చేయవద్దని లేకుంటే విద్యార్థుల అగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు ఈ కార్యక్రమం లోసర్పంచ్ మహేందర్ తో పాటు  నాయకులు,కడింగం శేఖర్ కొండ ఆంజనేయులు, కొత్తపెల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు

# రైతులు వరి కోసిన తర్వాత గడ్డిని కాల్చవద్దు కాల్చి పర్యావరణాన్ని పాడుచేయ్యెద్దు

## శ్రీకృష్ణ గోశాల ట్రస్ట్ చైర్మన్ అయ్యన్నగారి హరికృష్ణా రెడ్డి



**ఇల్లంతకుంట మే 4(జనం సాక్షి,)** ఇల్లంతకుంట మండలంలోని రైతులు వరికోసిన తర్వాత పొలాలను తగులబెట్టవద్దని పశుగ్రాసం కోసం మండల కేంద్రంలోని గోశాలకు తరలించండని శ్రీకృష్ణ గోశాల ట్రస్ట్ చైర్మన్ అయ్యన్నగారి హరికృష్ణా రెడ్డి రైతులకు విజ్ఞప్తి చేశారు. కొందరు రైతులువరిగడ్డిని కాల్చడం వలన భూసారం తగ్గి పోవడంతో పాటు నెలలోని సూక్ష్మ జీవులు నశిస్తాయి. అలాగే పర్యావరణానికి హాని చేస్తున్నారని అలా చేయకుండా మూగ జీవులయిన గోవులకు ఆహారంగా పంపిస్తే పర్యావరణ పరిరక్షణతో పాటు గోసంపదను పెంపొందించినవారమవుతామని తద్వారా గోపీడ, గోమూత్రంతో పంచగవ్యం లాంటిసేంద్రీయ ఎరువుల వాడకం పెరిగి భూసారంతోపాటు,ఆరోగ్యకరమయిన ,విశరహిత ఆహారం పొందే వీలుంటుందని పేర్కొన్నారు. కావున రైతులు సాధ్యమైనంత వరకు వరి గడ్డిని గోశాలకు తరలించాలని అయన కోరారు. సోమవారం రోజున గోశాలకు అనంతారం గ్రామానికి చెందిన జక్కుల స్వామి 30 గడ్డి కట్టలు,వెంకట్రావుపల్లె గ్రామానికి చెందిన మీసాలు మీనయ్య 30 కట్టలు,వంతడుపుల గ్రామానికి చెందిన చింతలపల్లి రాజిరెడ్డి 50 కట్టలు,అదే గ్రామానికి చెందిన హన్మాండ్ల చెలుమారెడ్డి 32 గద్దికట్టల పశుగ్రాసాన్ని గోశాలకు తీసుకురావడం జరిగినదని ఆ రైతులను ఈ సందర్భంగా అభినందించడం జరిగినది. వీరిని ఆదర్శంగా తీసుకొని రైతులు సేవాభావంతో పశుగ్రాసాన్ని తీసుకురావాలని హరికృష్ణా రెడ్డి కోరారు. హరికృష్ణా రెడ్డి వెంట నారెడ్డి మహేందర్ రెడ్డి ట్రస్ట్ సభ్యులు ఉన్నారు.

# వార్పిన్ కార్మికుల కూలి పెంచాలి




**సిరిసిల్ల టౌన్ మే 4 (జనం సాక్షి)** పవర్ లూం అనుబంధ రంగమైన వార్పిన్ కార్మికుల కూలీ యజమానులు వెంటనే పెంచి ఇవ్వాలని సిఐటియూ నాయకులు మూషం రమేష్ డిమాండ్ చేశారు. సోమవారం వార్పిన్ కార్మికుల కూలి పెంచాలని పట్టణంలో ర్యాలీ తీసి జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూకార్మికుల సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని కలెక్టర్ ను కోరడం జరిగిందని వివరించారు. ఈ సమ్మె కొనసాగుతూ అనుబంధ రంగాల కార్మికుల మీద ప్రభావం పడుతుందని యజమానులు మొండిగా వ్యవహరించకుండా కూలి పెంచాలని అన్నారు. వెయ్యి పోగులకు 38 రూపాయలు అడిగితే 37 రూపాయలు కాడికి యజమానులు ఇస్తామని, అగ్రిమెంటుకు రావాలని చెప్పి చివరికి మళ్ళీ 36 కాడికి అగ్రిమెంట్ చేస్తామనడం యజమానుల వైఖరి సరైంది కాదన్నారు. ఒక్క భీముకు. ఒక రూపాయి పెంచితే మూడు రూపాయలు మాత్రమే పెరుగుతుంది. నెలకు 300 రూపాయలు మాత్రమే పెరిగే దానికి ఇంత రాద్ధాంతం యజమానులు చేయడం ఇంతవరకు సరైందన్నారు. యజమానులు వార్పిన్ కార్మికులపై కక్ష సాధింపు ధోరణి కొనసాగించకుండా సమస్య పరిష్కరించాలని అన్నారు. 37 రూపాయల కూలి అగ్రిమెంట్ జరిగే వరకు సమ్మె కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కోడం రమణ, సిరిమల్లె సత్యం, శ్రీరామ్ సదానందం, అన్నల్దాస్ గణేష్, వార్పిన్ కార్మికులు ఉడుత రవి, మచ్చ వేణు, బూట్ల వెంకటేశం, ఐరేని ప్రవీణ్ మరో 150 మంది వరకు పాల్గొన్నారు.

# సెల్ఫ్ ఎన్యుమరేషన్ సెన్సెస్-2027..

## ○ జనగణన స్వయం నమోదుపై అవగాహన..



**గోదావరిఖని, జనంసాక్షి:**
పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం రామగుండం ఏరియా-1 పరిధిలోని ఉద్యోగులందరికీ 'సెన్సస్ 2027-సెల్ఫ్ ఎన్యుమరేషన్' (జనగణన స్వయం నమోదు) ప్రక్రియపై అవగాహన కల్పించేందుకు సోమవారం ఆర్‌జీ-1 జీఎం కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్‌లో ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు.సదస్సుకు యం.రవీందర్‌రెడ్డి మేనేజర్ (పర్సనల్) ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అవగాహన సదస్సులో యం.రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ రాబోయే 2027 జనగణనలో భాగంగా ప్రవేశపెట్టిన ఈ 'సెల్ఫ్ ఎన్యుమరేషన్' విధానంపై క్షేత్రస్థాయిలో ఉద్యోగులందరికీ అవగాహన కల్పించడమే ఈ సమావేశ ప్రధాన ఉద్దేశ్యం అని అన్నారు. జనగణన ప్రక్రియలో 'స్వయం నమోదు' దేశవ్యాప్తంగా త్వరలో ప్రారంభం కానున్న జనగణన కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం ఈసారి పౌరులకు 'స్వయం నమోదు' సౌకర్యాన్ని కల్పించింది. ప్రజలు తమ ఇంటి నుండే సులభంగా, సురక్షితంగా తమ వివరాలను నమోదు చేసుకునేలా ప్రత్యేక పోర్టల్‌ను రూపొందించారన్నారు. గతంలో జనగణన గణన అధికారులు ప్రతి ఇంటికీ వచ్చి వివరాలు అడిగి ఫారమ్ నింపేవారన్నారు. ఇప్పుడు, ప్రజలు తమ స్మార్ట్‌ఫోన్ లేదా కంప్యూటర్ ద్వారా ప్రభుత్వ అధికారిక వెబ్‌సైట్‌లోకి వెళ్లి, తమ కుటుంబ సభ్యుల వివరాలను స్వయంగా ఎంటర్ చేయవచ్చన్నారు.

**నమోదు చేసుకునే విధానం:**
ప్రభుత్వం కేటాయించిన అధికారిక జనగణన పోర్టల్‌ను సందర్శించాలని, పౌరులు తమ మొబైల్ నంబర్ ద్వారా రిజిస్టర్ చేసుకోవాలని, దీనికి ఒక ఓటీపీ వస్తుందన్నారు.కుటుంబ యజమానితో పాటు ఇంటి వివరాలను నింపాలన్నారు. నమోదు పూర్తయిన తర్వాత ఒక రెఫరెన్స్ వస్తుందని, దీనిని భద్రపరుచుకోవాలన్నారు.గణన అధికారి మీ ఇంటికి వచ్చినప్పుడు, కేవలం ఆ రెఫరెన్స్ నంబర్ చూపిస్తే సరిపోతుందన్నారు.వారు మళ్ళీ మిమ్మల్ని ప్రశ్నలు అడగాల్సిన అవసరం ఉండదన్నారు. దీనివలన సమయం ఆదా కావడమే కాకుండా ప్రజలు తమకు వీలైన సమయంలో వివరాలను నమోదు చేసుకోవచ్చని వెల్లడించారు. వ్యక్తిగత వివరాలను నేరుగా ప్రభుత్వానికి పంపడం వల్ల భద్రత పెరుగుతుందని రవీందర్‌రెడ్డి పేర్కొన్నారు. గణనలో తప్పులు దొర్లకుండా ప్రజలు స్వయంగా తనిఖీ చేసుకుని వివరాలు ఇవ్వవచ్చన్నారు. ఈ ప్రక్రియ ద్వారా జనగణనను పేపర్ రహితంగా మార్చే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని సూచించారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకుని, దేశాభివృద్ధిలో కీలకమైన జనగణన ప్రక్రియలో ఉద్యోగులందరు భాగస్వాములు కావాలని తెలిపారు. డీజీఎం (ఎక్స్‌ప్లోరేషన్) రమేష్, టిటిసి మేనేజర్ అశోక్‌రావు, ఫైనాన్స్ మేనేజర్ మోహన్‌రావు, మాధవి,సీనియర్ లా ఆఫీసర్ అఫ్రిన్ బేగం, డివైపీఎం వేణు, సీనియర్ పివోలు శ్రావణ్‌కుమార్, హనుమంతరావు,అన్ని గనుల రక్షణ అధికారులు,సంక్షేమాదికారులు, జిఎం కార్యాలయానికి చెందిన అన్ని విభాగాల అధిపతులు, మెడికల్, సివిల్, వర్క్ శాఫ్, టీటీసీ, సెక్యూరిటీ విభాగాల అధికారులు పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోళ్లపై మంత్రి 'ఉత్తమ్' సమీక్ష

మాయిశ్చర్ యంత్రాలు, ఆటోమేటిక్ ప్యాడీ క్లీనర్లు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే కేటాయించిన రైస్ మిల్లులకు తరలించాలని, ఎక్కడా జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. హమాలీలు, వాహనాల కొరత రాకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని తెలిపారు.ప్రతి కొనుగోలు కేంద్రాన్ని గ్రామ, మండల స్థాయి అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని, మే నెల చివరికల్లా 80 శాతం ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు.అనంతరం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో పూర్తి స్థాయి సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు.కొనుగోలు కేంద్రాల్లో ప్రేమ యంత్రాలు , ఆటోమేటిక్ ప్యాడీ క్లీనర్లు అందుబాటులో ఉంచుతున్నామని, ప్రతి కేంద్రానికి అవసరమైన టార్పాలిన్ కవర్లు సరఫరా చేస్తున్నామని చెప్పారు.ఎండ తీవ్రత దృష్ట్యా తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. హమాలీలు, వాహనాల కొరత లేకుండా స్థానికంగా అందుబాటులో ఉన్న వనరులను వినియోగించుకోవాలని అధికారులను ఆదేశించారు.తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే కేటాయించిన రైస్ మిల్లులకు తరలించాలని, ఎక్కడా జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. సమన్వయంతో పని చేసి యాసంగి ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేయాలని సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి కాళిందిని, జిల్లా సహకార శాఖ అధికారి శ్రీమాల, మార్కెటింగ్ శాఖ అధికారి ప్రవీణ్ రెడ్డి, పౌర సరఫరాల శాఖ అధికారులు శ్రీనాథ్, శ్రీకాంత్,తదితరులు పాల్గొన్నారు.




## కార్మిక క్షేత్రంలో కార్మికోద్యమాలు బలోపేతం చేయండి

### ఏఐటీయూసీ మహాసభలో సదానందం,సునీల్ పిలుపు

**గోదావరిఖని, జనంసాక్షి:**
ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటీయూసీ) రామగుండం నగర సమితి మూడో మహాసభలు ఎఫ్‌సిఐ-క్రాస్ రోడ్‌లోని ఓ ఫంక్షన్ హాల్‌లో హట్టహాసంగా ఎర్ర తోరణాలతో పండుగ వాతావరణంలో నిర్వహించారు. మహాసభ సూచికగా ముందుగా ఏఐటీయూసీ సినియర్ నాయకులు అబ్దుల్ కరీం జెండా ఆవిష్కరణ చేసారు.అమర వీరులకు సంతాపం శనిగరపు చంద్రశేఖర్ ప్రవేశపెట్టారు. మౌనం పాటించారు. మహాసభలకు అబ్దుల్ కరీం అధ్యక్షత వహించగా, శనిగరపు చంద్ర శేఖర్ కార్యదర్శి నివేదికా ప్రవేశపెట్టిన అనంతరం సభలో ముఖ్యఅతిథులుగా సిపిఐ-ఏఐటీయూసీ జిల్లా జిల్లా కార్యదర్శులు తాండ్ర సదానందం, కడారి సునీల్,కార్పొరేటర్ మార్కాపూరి సూర్య పాల్గొని ప్రసంగిస్తూ కార్మిక క్షేత్రంలో కార్మికోద్యమాలు బలోపేతం చేయాలని, కార్మిక వర్గానికి వారు పిలుపునిచ్చారు.పారిశ్రామిక ప్రాంతం ఈ కార్మిక క్షేత్రంలో ఉన్న సంఘటిత కార్మికులు తమ హక్కుల కోసం ఏఐటీయూసీ జెండా అండగా ఉంటుందని, పోరాటాలు చేసి తమ హక్కుల కోసం ఉద్యమాలు చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈనెల 24న సుల్తానాబాద్‌లో జరిగే ఏఐటీయూసీ నాలుగో మహాసభలను విజయవంతం చేయాలని వారు కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. కేంద్రంలో బిజెపి మోడీ ప్రభుత్వం అతిక్రూరంగా కార్మిక వర్గాన్ని బజారున పడేసే విదంగా పెట్టుబడి దారులైన ఆదాని, అంబానిలు మరింత సంపన్నులు అయ్యేందుకు 44 కార్మిక చట్టాలను తొలగిస్తామనే ఆలోచనను విరమించు కోవాలన్నారు. నరేంద్ర మోడీ ఖబర్దార్ కార్మికుల అగ్రహానికి గురికాక తప్పదని వారు హెచ్చరించారు. ఈ మహాసభ కార్యక్రమం లో ఏఐటీయూసీ రామగుండం నగర సమితి నాయకులు అబ్దుల్ కరీం,శనిగరపు తిరుమల -చంద్రశేఖర్, యేర్రల లేనిన్ రెడపాక లక్ష్మిన్, నాంసాని శంకర్, వైనాల రవి, కలికోట సతీష్ కుమార్, ఓదెల రమేష్,పులిపాక విజయలక్ష్మి, శేఖర్ భోగే, వందన, పిట్టల అమూల్య, పాకాలపాటి నాగమణి, శేఖర్, బుర్ర సాయిచరణ్, సకటం రమ్యశ్రీ, దాసం సుబ్బరాజు, తణుకు సత్యనారాయణ, రేణిగుంట్ల పోశం, కాంపల్లి రాజయ్య, కాసిపేట రాజేశ్వరి, జులా లక్ష్మి, షేక్ మసూద్, బాల్‌రాజ్, ఐలక్క, తదితరులు పాల్గొన్నారు.

## టైసన్ శ్రీనుకు భూనిర్వాసిత గ్రామాల సంక్షేమ సంఘం సన్మానం..

**గోదావరిఖని, జనంసాక్షి:**



సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ (ఐఎన్‌టీయూసీ) ఆర్‌జీ-1 ఏరియా సీనియర్ జనరల్ సెక్రటరీ ఆరెపల్లి శ్రీనివాస్ (టైసన్ శ్రీను)కు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక (శ్రమశక్తి) అవార్డు రావడం పట్ల సింగరేణి భూనిర్వాసిత ప్రభావిత గ్రామాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సోమవారం సన్మానించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు శంకర్ మాట్లాడుతూ టైసన్ శ్రీను కష్టానికి ప్రతి ఫలం దక్కిందన్నారు. శమశక్తి అవార్డుకు ఎంపిక కావడానికి కృషి చేసిన ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్, తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వయిజరి బోర్డు చైర్మన్ జనక్‌ప్రసాద్ కు కృతజ్ఞతలు తెలుపుతున్నామని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలోసింగరేణి భూనిర్వాసిత ప్రభావిత గ్రామాల సంక్షేమ సంఘం ఆర్‌జీ-1 కో-ఆర్డినేటర్ జనగామ కృష్ణవేణి,కాంపెల్లి వెంకటి, క్రాంతి, నాగలక్ష్మి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన ప్రగతికి బలమైన అడుగులు..

### రామగుండంలో సమగ్ర సమీక్ష సమావేశం..

**గోదావరిఖని, జనంసాక్షి:**



రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎంఎస్ రాజ్‌ఠాకూర్ ఎన్టీపీసీ కాకతీయ హాల్‌లో నిర్వహించిన '99రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక' సోమవారం నియోజకవర్గ స్థాయి సమావేశంలో పాల్గొన్నారు.ఈ సమావేశం ప్రజా పాలనలో పారదర్శకత, వేగం, సమర్థతను పెంపొందించేందుకు నిర్వహించారు. సమావేశంలో గత 99 రోజులలో ప్రభుత్వ పథకాల అమలు, అభివృద్ధి కార్యక్రమాల పురోగతి, ప్రజలకు అందుతున్న సేవల నాణ్యతపై విస్తృతంగా సమీక్షించారు. ముఖ్యంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధి, సంక్షేమ పథకాల పంపిణీ, భూసంబంధిత సమస్యల పరిష్కారం,గృహ నిర్మాణ కార్యక్రమాల పురోగతి వంటి అంశాలపై లోతైన చర్చ జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అధికారులకు స్పష్టమైన దిశానిర్దేశం చేస్తూ, ప్రతి పథకం లబ్ధిదారులకు సమయానికి చేరేలా కృషి చేయాలని, ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ అరుణశ్రీ, రామగుండం నగరపాలక మేయర్ మహంకాళి స్వామి , కార్పొరేటర్లు,సర్పంచులు,ముఖ్య నాయకులు, కార్యకర్తలు,వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.ఈ సమావేశం ద్వారా ప్రజా పాలన మరింత బలోపేతం చేస్తూ, అభివృద్ధి లక్ష్యాలను సమర్థవంతంగా సాధించేందుకు అందరూ కలిసికట్టుగా ముందుకు సాగాలని నిర్ణయించారు.

## సింగరేణి వ్యాప్తంగా టీఎన్‌టీయూసీ కార్మిక బాట

### ○ టీఎన్‌టీయూసీ జనరల్ సెక్రెటరీ మనిరాంసింగ్

**గోదావరిఖని, జనంసాక్షి:**
సింగరేణి కాలరీస్ లెబర్ యూనియన్ (టీఎన్‌టీయూసీ) ఆధ్వర్యంలో బెల్లంపల్లి రీజియన్‌లో మొదలు పెట్టడం జరిగిందని యూనియన్ జనరల్ సెక్రెటరీ మనిరాంసింగ్ అన్నారు.గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.సింగరేణి వ్యాప్తంగా ఉన్న 11 రీజియన్‌లలో పర్యటిస్తామన్నారు.రామగుండం రీజియన్‌లోని జీడీకే.1వ గని ఆవరణలో కార్మిక బాట, ఏరియా వర్క్‌షాప్‌లో కార్మిక బాట నిర్వహించామన్నారు.సింగరేణిలో అనేక సమస్యలు పెండింగులో ఉన్నాయని, గెలిచిన సంఘం, ప్రాతినిధ్య సంఘం నిమ్మకు నిరెత్తినట్టు వ్యవరిస్తున్నాయన్నారు.ఆ సంఘాలు ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి నెరవేర్చలేదన్నారు.కార్మికులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని, కార్మిక బాటలో అనేక విషయాలు కార్మికులు వివరిస్తామన్నారు. ఎన్నికలు జరిగి రెండు సంవత్సరాలు పూర్తవుతుందని, నూతన బొగ్గుబావులు రాలేదన్నారు.కొత్తగా ఉద్యోగాలు ఇవ్వలేదన్నారు.మెడికల్ అన్‌ఫిట్ ఆగిపోయిందని,స్వంత ఇంటి కళా నెరవేర్చలేదని,పెర్క్స్ పై మినహాయింపు లేదని,మారుపేర్ల మార్పిడి చెయ్యలేదని,కాంట్రాక్ట్ కార్మికుల పర్మినెంట్ జరగలేదని, సుప్రీంకోర్టు తీర్పు సమాన పనికి సమాన వేతనం ఆమలు కాలేదని,రిటైర్డ్ కార్మికుల పెన్షన్ పెంపు లేదని,పెరిగిన ధరలకు అనుకూలంగా పెన్షన్ పెంచాలన్నారు. అగ్రిమెంట్ ప్రకారం మైనింగ్ డిప్లమా వారికి బి-గ్రేడ్ ఇవ్వలేదన్నారు.సీపీఎంఆర్ఎస్ రూ.25 లక్షలు అధికారులకు పెంచిన విదంగా కార్మికులకు కూడా రూ.25 లక్షలు ఇవ్వాలన్నారు.ఇలా అనేక సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు.విలేకరుల సమావేశంలో టీఎన్‌టీయూసీ నాయకులు నిమ్మకాయల ఏడుకొండలు, గాద్దల నారాయణ , సల్ల రవీందర్, ముదిగంటి దామోదర్‌రెడ్డి,పెగడపేల్లి రాజనర్సు,బొల్లు మల్లయ్య, కొండి శ్రీనివాస్ సుందిళ్ళ స్వామి తదితరులు పాల్గొన్నారు.



## నేల ఆరోగ్యం పరిరక్షణ ప్రాముఖ్యత ఏవో అనూష



**ముస్తాబాద్ మే 4 (జనం సాక్షి)** ముస్తాబాద్ మండలం లోని వివిధ గ్రామాల రైతు వేదిక కార్యక్రమంలో నిర్వహించిన రైతు వారోత్సవాలు కార్యక్రమం గ్రామ సర్పంచ్ లు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి అనూష మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాల లో భాగంగా 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామంలో రైతులకు అవగాహన కల్పిస్తూ నేల ఆరోగ్య పరిరక్షణ ముఖ్య పాత్ర నేల నమూనాల సేకరణ విధానం ఎరువుల వినియోగం సహజ వ్యవసాయం నాణ్యతమైన విత్తనాల వినియోగం. రైతులకు సరైన పద్ధతిలో నేల నమూనాలను ఏల స్వీకరి. పరీక్షలకు ఎలా పంపాలి ఆ ఫలితాలు ఏ ఆధారంగా ఎరువులు వినియోగించాలి ఎలా నిర్ణయించుకోవాలి అనే విషయాలను అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ తలారి రాణి నర్సింలు, అవును సర్పంచ్ నక్క దాసరి రవి.

## ప్రజావాణిలో దరఖాస్తులను నిరాకరించడం సరికాదు

### అన్ని రకాల దరఖాస్తులను తీసుకొని జవాబుదారీగా ఉండాలి
### వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్



**మంథని, ( జనంసాక్షి ) :** పెద్దపల్లి జిల్లా మంథని రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో కొంతమంది దరఖాస్తుదారుల దరఖాస్తులను తీసుకోకుండా రెవెన్యూ అధికారులు నిరాకరించారని ఇది సరైన విధానం కాదని దీన్ని వ్యవసాయ కార్మిక సంఘం తీవ్రంగా వ్యతిరేకిస్తుందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ అన్నారు. ఇంతకుముందు జిల్లా కేంద్రంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించబడేది దూర భారం సమయ భావం గ్రామీణ పేద ప్రజల వ్యయ ప్రయాసాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం డివిజన్ స్థాయిలో ప్రజావాణి నిర్వహించి ప్రజల సమస్యలను పరిష్కరించాలని నిర్ణయం తీసుకుందన్నారు.దానిలో భాగంగానే ఈరోజు ప్రజలు ప్రజావాణి కార్యక్రమానికి హాజరయ్యారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు పదే పదే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని ప్రజావాణిలో వచ్చే ప్రతి దరఖాస్తుకు పరిష్కారం చూపాలని అంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొన్ని మాసలు ప్రజా భవన్ లో ప్రజా దర్బార్ పేరుతో దరఖాస్తులను స్వీకరించిందని అన్నారు.కానీ క్షేత్రస్థాయిలో రెవెన్యూ అధికారులకు ప్రజల సమస్యల పట్ల చిత్తశుద్ధి లేదు. సోమవారం మంథని రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో రెవెన్యూ అధికారులు వ్యవహరించిన తీరు సరికాదని కార్యాలయానికి వచ్చే ప్రతి దరఖాస్తుదారు నుండి దరఖాస్తులను స్వీకరించి పరిష్కారం చూపాలే లేకుంటే వ్రాతపూర్వకంగా సమాధానం ఇవ్వాల్సిన బాధ్యత అధికారులదేనని ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు ప్రజావాణికి వచ్చే ప్రజల ప్రతి దరఖాస్తును స్వీకరించి పరిష్కారం చూపాలని లేనిపక్షంలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరిస్తున్నట్లు ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## రేషన్ బియ్యంలో తుట్టెలు, రాళ్లు మెరిగలు



**మంథని, ( జనంసాక్షి ) :** పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో ప్రజాపంపిణీ ద్వారా ప్రజలకు అందచేస్తున్న రేషన్ సన్నబియ్యంలో పెద్ద రాళ్ళు, చిన్నచిన్న రాళ్ళు మెరిగలు నూకలు వస్తున్నాయని ఆధారాలతో ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ ను కలిసి దరఖాస్తు అందచేసినట్లు తెలిపిన కమాన్ పూర్ మండలం రొంపికుంట నివాసి, కవి రచయిత, జర్నలిస్టు సామాజిక కార్యకర్త కూచన మల్లయ్య మహర్షి తెలిపారు. పది కిలోల రేషన్ బియ్యం శుభ్రం చేస్తే 50 పెద్దరాళ్ళు 550 చిన్న చిన్నరాళ్ళు 350 మెరిగలు 700 గ్రాముల నూకలు, తుట్టెలుకట్టిన బియ్యం వచ్చినట్లు ప్రజావాణిలో కలెక్టర్ కు ఇచ్చిన ఫిర్యాదులో తెలుపగా జిల్లా కలెక్టర్ స్పందిస్తూ అలాంటి బియ్యం ఎవరు తీసుకోవద్దని ,ఈసారి నిజామాబాద్ సంబంధిం చిన బియ్యం వచ్చాయని తెలుపుతు పౌరసరఫరాల శాఖను పరిశీలించాలని ఆదేశించారని ఆయన తెలిపారు. ఎంతో ప్రతిష్టా త్మకంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ సంక్షేమ పథకంవల్ల ప్రభుత్వానికి మంచిపేరు రావాలంటే సంబంధించిన మంత్రి నాణ్యమైన సన్న బియ్యం పథకానికి చెడ్డపేరు తెస్తున్న మిల్లర్ల పై తగిన చర్య తీసుకొని పథకాన్ని పగడ్బంధిగా అమలుచేయాలని కోరుతూ ఈ విషయమై రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి పేషికి ఆధారాలతో లేఖ రాస్తానని ఆయన తెలిపారు.

## చందనాపూర్‌లో ఉచిత ఛాతీ ఎక్స్‌రే పరీక్షలు



**రామగిరి, (జనంసాక్షి ) :** క్షయ రోగ నిర్మూలన లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న నిక్షయ్ శివిర్ ఫేజ్-2 కార్యక్రమంలో భాగంగా రామగిరి మండలం చందనాపూర్ గ్రామంలో సోమవారం 14 సంవత్సరాలు పైబడిన గ్రామ ప్రజలందరికీ ఉచిత ఛాతీ ఎక్స్‌రే పరీక్షా శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో క్షయ లక్షణాలు ఉన్న సింప్టమాటిక్ వ్యక్తులు, క్షయ రోగులు, పాత క్షయ రోగులు, వారి కుటుంబ సభ్యులు, షుగర్ వ్యాధిగ్రస్తులు, రక్తహీనత, పోషకాహార లోపం, ఆస్తమా, దీర్ఘకాలిక దగ్గు వంటి సమస్యలతో బాధపడుతున్నవారు, అలాగే 60 సంవత్సరాలు పైబడిన వయోవృద్ధులకు ప్రత్యేకంగా స్క్రీనింగ్ నిర్వహించారు. అనుమానితుల నుంచి కఫం నమూనాలను సేకరించి పరీక్షలకు పంపించారు. ఈ కార్యక్రమం వల్ల గ్రామంలో క్షయ వ్యాధిని తొలిదశలోనే గుర్తించి, తగిన చికిత్స అందించేందుకు వీలు కలుగుతుందని ఎంఎల్‌హెచ్‌పి అనుషా అప్పాసి తెలిపారు. ఆరోగ్యవంతమైన గ్రామమే లక్ష్యంగా ఇలాంటి శిబిరాలను నిరంతరం నిర్వహిస్తామని సర్పంచ్ కొండ మంజుల శ్రీనివాస్, ఉప సర్పంచ్ రజిత రాంచందర్ తెలిపారు. ఇలాంటి ఆరోగ్య కార్యక్రమాలను ప్రోత్సహిస్తూ గ్రామాభివృద్ధికి కృషి చేస్తున్న సర్పంచ్ కి గ్రామ ప్రజలు అభినందనలు తెలిపారు.

## ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపీడీవో లచ్చులు



**ముస్తాబాద్ మే 4( జనం సాక్షి)** ముస్తాబాద్ మండలం చీకోడ్ గ్రామంలో ఉపాధి హామీ పనులను పరిశీలించిన మండల అభివృద్ధి అధికారి లచ్చులు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధి కూలీలు ఆరోగ్యంగా ఉండాలి ఉదయం ఏడు గంటల పనికి వెళ్లాలి పని పూర్తి చేసుకొని 11:00 వరకు ఇంటికి మళ్ళీ తిరిగి రావాలి పని వద్ద టెంట్లు ఏర్పాటు చేయాలి. మంచినీళ్లు ఓ ఆర్ ఎస్ పాకెట్లు, మజ్జిగ ప్యాకెట్లు, అందుబాటులో ఉంచాల్సిందిగా పంచాయతీ కార్యదర్శికి చెప్పడం జరిగింది. కూలీలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూసుకోవలసిన బాధ్యత మనపై ఉంది అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొమ్మిన ఆంజనేయులు, ఉపసర్పంచ్ పంచాయతీ కార్యదర్శి పంచాయతీ పాలకవర్గం గ్రామస్తులు పాల్గొన్నారు

## సంటి మహేష్‌కు కేంద్ర మంత్రి బండి సంజయ్ సన్మానం



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి మే 4 (జనంసాక్షి)** భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా వేములవాడకు చెందిన సంటి మహేష్ నియామకమయ్యారు. సోమవారం కరీంనగర్లో వున్న కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ను అయన మర్యాద పూర్వకంగా కలిశారు.తన నియామకనంతరం తొలిసారిగా మంత్రిని కలిసిన ఆయనను కేంద్ర మంత్రి శాలువాతో సన్మానించి అభినందనలు తెలియజేశారు.అనంతరం కేంద్ర మంత్రి మాట్లాడుతూ పార్టీ బలోపేతం దళిత వర్గాల సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.ప్రధాని మోదీ నాయకత్వంలో దళితుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లాలని, పార్టీ బలోపేతానికి ఎస్సీ మోర్చా మరింత ఉత్సాహంతో పని చేయాలన్నారు.అయన వెంట చిక్కుడు మల్లేశం పాల్గొన్నారు.

## ఉప సర్పంచ్‌ల ఫోరం ఉపాధ్యక్షుడిగా కొత్తపల్లి సతీష్‌కి సన్మానం



**మంథని, ( జనంసాక్షి ) :** పెద్దపల్లి జిల్లా ఉప సర్పంచ్‌ల ఫోరం ఉపాధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన కొత్తపల్లి సతీష్‌ను సోమవారం సిద్దిపల్లి గ్రామంలో ఘనంగా సత్కరించారు. సిద్దిపల్లి సర్పంచ్ బంగారు కళ్యాణి మహేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొని శాలువాలతో సన్మానం చేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కొత్తపల్లి సతీష్‌కు లభించిన ఈ పదవి మండలానికి గౌరవకారణమని పేర్కొన్నారు. ఆయన తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ ఉప సర్పంచ్‌ల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మబ్బు పుష్పలత వెంకటేష్, బిల్లా వెంకటేష్, మోర అనూష ప్రశాంత్, ఎనగందుల శిరీష సతీష్, మడిశెట్టి రమేష్, కొలిపాక వెంకన్న తదితరులు పాల్గొని సతీష్‌ను ఘనంగా సన్మానించారు.

## శ్రీ ఎల్లమ్మతల్లి విగ్రహ ప్రతిష్టకు మంత్రికి ఆహ్వానం



**ముత్తారం మే 04(జనంసాక్షి)** ముత్తారం మండలం అడవిశ్రీరాంపూర్ గ్రామంలో ఈ నెల9న శ్రీ ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి నిర్వహించనున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరు కావాలని తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజి తోపాటు గ్రామస్తులు మంత్రి క్వాటర్ లో కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. సానుకూలంగా స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు విగ్రహ ప్రతిష్టకు తప్పకుండా హాజరవుతానని హామీ ఇచ్చారు.ఈ ఆహ్వాన కార్యక్రమంలో కూనూరి సత్యనారాయణ,గట్టు సదయ్య, విరగోని సంతోష్,బండి క్రాంతి కుమార్,వార్డు సభ్యుడు విరగోని, అంజి తోపాటు తదితరులు పాల్గొన్నారు,

# ప్రభుత్వం చేపడుతున్న ప్రతి పథకం ప్రజలకు చేరాలి..

- ○ ఎన్టీపీసీ మరో నాలుగు 800 మెగావాట్ల యూనిట్ల నిర్మాణం..
- ○ మేడిపల్లి ఓసీపీ జల విద్యుత్ ఉత్పాదన కేంద్రం ఏర్పాటు..
- ○ రామగుండం శాసన సభ్యులు ఎంఎస్ రాజ్‌ఠాకూర్..





**గోదావరిఖని, జనంసాక్షి:** ప్రభుత్వం చేపడుతున్న ప్రతి పథకం ప్రజలకు చేరాలని రామగుండం శాసన సభ్యులు ఎంఎస్ రాజ్‌ఠాకూర్ అన్నారు. ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక నియోజకవర్గ స్థాయి సమావేశం సోమవారం ఎన్‌టిపిసి పిటిఎస్‌లోని కాకతీయ కళ్యాణ మండపంలో నిర్వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ పేదలు, మహిళలు,నిస్సహాయ స్థితిలో ఉన్న వారి సంక్షేమం గురించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలలో కొన్నిటి వివరాలు ప్రజా ప్రతినిధులకు కూడా తెలియకపోవడంతో ప్రజలకు చేరడంలేదని తాను గమనించానని అన్నారు. ఆయా పథకాలపై అవగాహన కల్పించడానికి ప్రజా ప్రతినిధులతో అలాగే స్వశక్తి మహిళలతో సమావేశాలు నిర్వహిశీ చడానికి ఏర్పాట్లు చేయాలని అన్నారు.దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయని విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కేబినెట్ వినూత్న పథకాలు రూపొందిస్తూ అమలు చేయడాన్ని అభినందిస్తున్నానని అన్నారు.గత ప్రభుత్వ హయాంలో బొందల గడ్డగా మారిన రామగుండాన్ని నవ నిర్మాణం చేయడానికి మంత్రి శ్రీధర్‌బాబు, ఉప ముఖ్యమంత్రి, ముఖ్యమంత్రితో పాటు అందరు మంత్రులు సహకరిస్తున్నారని అన్నారు.దేశానికి వెలుగునిస్తున్నది,రాష్ట్రానికి త్రాగు నీరు,సాగు నీరు ఇస్తున్నది రామగుండమేనంటూ తాను వారిని ఒప్పించి ఆర్థిక విపత్కర పరిస్థితులలోనూ నిధులు రాబడుతున్నానని అన్నారు.రామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో రూ.577.00 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు పురోగతిలో ఉండగా సింగరేణి సంస్థ ద్వారా రూ 105.00 కోట్ల విలువైన అభివృద్ధి పనులు జరుగుతున్నాయని అన్నారు. రూ.230.00 కోట్లతో రామగుండంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ భవన నిర్మాణం జరుగుతుందని అన్నారు.రూ.50.00 కోట్లతో ఐటిఐని ఎటిసిగా అభివృద్ధి చేశామని అన్నారు.రూ.25.00 కోట్లతో రామగుండంలో ఫ్లై ఓవర్ , రూ.20.00 కోట్లతో పెద్దంపేట డబుల్ రోడ్డు, రూ.60.00 కోట్లతో ధర్మారం కుక్కలగూడూరు రోడ్లు,రూ.110.00 కోట్లతో పెద్దంపేట- గోలివాడ, వేమునూరు, మద్దిర్యాల రోడ్లు,రూ.150.00 కోట్లతో హామ్ రోడ్లు, రూ 75.00 కోట్లతో లిఫ్ట్ ఇరిగేషన్ రూ.400.00 కోట్లతో పాలకుర్తి ఇరిగేషన్ ప్రాజెక్ట్, రూ.25.00 కోట్లతో ప్రభుత్వ ఆసుపత్రి కొత్త భవనం,రూ.160.00 కోట్లతో ఆసుపత్రి మరో భవనం,రూ.50.00 కోట్లతో కోర్టు, రూ.36.00 కోట్లతో నర్సింగ్ కళాశాల,రూ.10.00 కోట్లతో పిజి కళాశాల పరిపాలనా భవనం, రూ.12.00 కోట్లతో అంబేద్కర్ పార్క్ చెప్పుకుంటూ పోతే ఈ రెండేళ్ల కాలంలో రామగుండంలో చేసిన అభివృద్ధి పనుల జాబితా చాంతాడంత అవుతుందని అన్నారు. మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో వారితో సోలార్ విద్యుత్ ప్లాంట్లు,పెట్రోల్ బంక్‌లు ఏర్పాటుచేయిస్తున్నామని అన్నారు.నగరాన్ని విద్యా, వ్యాపార , ఉపాధి కల్పనా కేంద్రం తో పాటు పర్యాటక కేంద్రంగా కూడా తీర్చిదిద్దుతామని అన్నారు. ప్రతి ఇంటికి మంచి చేయాలనే సత్సంకల్పం తో పని చేస్తున్న తమ ప్రభుత్వానికి అండగా నిలవాలని అన్నారు.రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో పదేళ్ళ పాటు నిర్లక్ష్యానికి గురైన నగరాన్ని తన అభివృద్ధి పనులతో ఎంఎల్ఎ రాజ్ ఠాకూర్ పునర్నిర్మాణం చేస్తున్నారని అన్నారు.ఈ పునర్నిర్మాణ ప్రక్రియలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని అన్నారు.ఎంఎల్ఎ నేతృత్వంలో రామగుండం నగరం త్వరలోనే అద్భుత నగరంగా తెలంగాణ రాష్ట్రానికే తలమాణికంగా వెలుగొందుతుందని అన్నారు.

అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె.అరుణశ్రీ మాట్లాడుతూ మార్చి 6, 2026న ప్రారంభమైన ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా వివిధ కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగిస్తున్నట్లు తెలిపారు.రూ.577 కోట్లతో అభివృద్ధి పనులు చురుగ్గా సాగుతున్నాయని అన్నారు.ఎర్లీ బర్డ్ ఆఫర్ కింద ఆస్తి పన్ను వసూలు చేయడంలో ,స్త్రీ నిధి పథకం అమలు చేయడంలో, వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ లు నిర్మించడంలో, అమృతం యాప్‌లో నల్లాకనెక్షన్ వివరాలు అప్ లోడ్ చేయడంలో, నల్లా బిల్లులు ఆన్లైన్ చేయడంలో దేశంలో, రాష్ట్రంలో రామగుండం ఉత్తమ స్థానంలో నిలిచిందని అన్నారు.జనగణనలో సెల్ఫ్ ఎన్యూమరేషన్ సౌలభ్యాన్ని ఉపయోగించుకొని స్వీయ నమోదు చేసుకోవాలని అన్నారు.ఈ సమావేశంలో ఆర్‌డిఓ గంగయ్య, నగర పాలక సంస్థ ఎస్‌ఇ గురువీర, పిడి (హౌసింగ్) రాజేశ్వర్, ఎన్‌పిసిసిఎల్ ఎస్‌ఇ గంగాధర్ , డిఇ ప్రభాకర్,ఎడి) అగ్రికల్చర్ శ్రీనాద్, ఆర్ టి సి డి పో మేనేజర్ నాగ భూషణం, నీటి పారుదల విభాగం అధికారి శరత్ బాబు స్త్రీనిధి ఆర్‌ఎంఒ దుర్గాప్రసాద్ జిల్లా సంక్షేమాధికారి, ఎంఇఓ, ఇంటర్మీడియేట్ బోర్డు అధికారి తదితరులు తమ విభాగాల వారీగా తమ ప్రగతి నివేదిక వివరించారు. రామగుండం, అంతర్గాం,పాలకుర్తి మండలాల అధికారులు,ఈ సంధర్భంగా ఆయా విభాగాలు వైద్య ఆరోగ్యశాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ సంక్షేమ కార్యక్రమాల పురోగతి, మహిళా స్వశక్తి సంఘాల ఉత్పత్తుల విక్రయాల స్టాళ్లు ఏర్పాటు చేయగా ఎంఎల్ఎ, మేయర్ సందర్శించారు.కార్యక్రమం అనంతరం ఎంఎల్ఎ చేతుల మీదుగా అదే వేదికపై విద్యుత్ భద్రత పోస్టర్ ఆవిష్కరించారు.కళ్యాణ లక్ష్మీ చెక్కులు పంపిణీ చేశారు.చీరల పంపిణీ ప్రారంభించారు. రూ.48 కోట్ల 58 లక్షల విలువైన స్త్రీ నిధి చెక్కులు పంపిణీ చేశారు.పిఓఎస్ యంత్రాలను ఎస్ఎల్ ఎఫ్‌లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ కొలని కవిత, మార్కెట్ కమిటీ ఛైర్మన్ గడ్డం తిరుపతి, పలువురు కార్పొరేటర్లు,గ్రామాల సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, ఆర్‌పిలు పాల్గొన్నారు.

# ఏఐ, రోబోటిక్ లెర్నింగ్ ప్రోగ్రాం భేష్

- ○ సమ్మర్ కోచింగ్ విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంపొందిస్తాయి..
- ○ జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణశ్రీ..



**గోదావరిఖని, జనంసాక్షి:** వేసవి సెలవులను సృజనాత్మకంగా వినియోగించు కునేందుకు తెలంగాణ ఫైబర్ గ్రిడ్ కార్పొరేషన్, టీ ఫైబర్, సూపర్ టీచర్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'సూపర్ సమ్మర్ కంప్యూటర్, ఏఐ అండ్ రోబోటిక్స్ లెర్నింగ్ ప్రోగ్రాం'ను సోమవారం ప్రారంభమైంది. గాంధీనగర్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ సమీపంలోని గాంధీపార్క్ ప్రభుత్వ పాఠశాలలో నిర్వహిస్తున్న ఈ సమ్మర్ క్యాంప్‌ను జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అరుణశ్రీ ప్రారంభించారు. విద్యార్థులతో మాట్లాడి లెర్నింగ్ ప్రోగ్రాం తీరుపై అడిగి తెలుసుకున్నారు.ప్రోగ్రామ్ నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ఈ క్యాంప్‌ను సద్వినియోగం చేసుకుని కంప్యూటర్, ఏఐ, రోబోటిక్స్‌పై ప్రాయోగిక జ్ఞానం పొందాలని సూచించారు.భవిష్యత్తులో టెక్నాలజీ కీలకపాత్ర పోషిస్తుందని, ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈ సమ్మర్ క్యాంప్‌లో భాగంగా విద్యార్థులకు కంప్యూటర్ వినియోగం,ఏఐ దైనందిన జీవితంలో ఉప యోగాలు, సరళమైన రోబోటిక్స్ నమూనాల తయారీ,ప్రాజెక్ట్ ప్రదర్శనలు వంటి అంశాల్లో ప్రాయోగిక శిక్షణ అందించనున్నారు. కార్యక్రమంలో ఏంఈఓ మల్లేశం, డీఆర్పీ ఎన్.రవి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే.రాంబాబు, స్వరూప్‌చంద్, రమేష్, పీఆర్పీ శ్రీలతతోపాటు తెలంగాణ ఫైబర్ గ్రిడ్ కార్పొరేషన్ మేనేజర్ శ్రీరామ్‌రాహూల్ జువ్వాడి బృందం పాల్గొన్నారు.

# ఏఐ, రోబోటిక్ లెర్నింగ్ ప్రోగ్రాం భేష్

- ○ సమ్మర్ కోచింగ్ విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంపొందిస్తాయి..
- ○ జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణశ్రీ..



**గోదావరిఖని, జనంసాక్షి:** వేసవి సెలవులను సృజనాత్మకంగా వినియోగించు కునేందుకు తెలంగాణ ఫైబర్ గ్రిడ్ కార్పొరేషన్, టీ ఫైబర్, సూపర్ టీచర్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'సూపర్ సమ్మర్ కంప్యూటర్, ఏఐ అండ్ రోబోటిక్స్ లెర్నింగ్ ప్రోగ్రాం'ను సోమవారం ప్రారంభమైంది. గాంధీనగర్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ సమీపంలోని గాంధీపార్క్ ప్రభుత్వ పాఠశాలలో నిర్వహిస్తున్న ఈ సమ్మర్ క్యాంప్‌ను జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అరుణశ్రీ ప్రారంభించారు. విద్యార్థులతో మాట్లాడి లెర్నింగ్ ప్రోగ్రాం తీరుపై అడిగి తెలుసుకున్నారు.ప్రోగ్రామ్ నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ఈ క్యాంప్‌ను సద్వినియోగం చేసుకుని కంప్యూటర్, ఏఐ, రోబోటిక్స్‌పై ప్రాయోగిక జ్ఞానం పొందాలని సూచించారు.భవిష్యత్తులో టెక్నాలజీ కీలకపాత్ర పోషిస్తుందని, ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈ సమ్మర్ క్యాంప్‌లో భాగంగా విద్యార్థులకు కంప్యూటర్ వినియోగం,ఏఐ దైనందిన జీవితంలో ఉప యోగాలు, సరళమైన రోబోటిక్స్ నమూనాల తయారీ,ప్రాజెక్ట్ ప్రదర్శనలు వంటి అంశాల్లో ప్రాయోగిక శిక్షణ అందించనున్నారు. కార్యక్రమంలో ఏంఈఓ మల్లేశం, డీఆర్పీ ఎన్.రవి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే.రాంబాబు, స్వరూప్‌చంద్, రమేష్, పీఆర్పీ శ్రీలతతోపాటు తెలంగాణ ఫైబర్ గ్రిడ్ కార్పొరేషన్ మేనేజర్ శ్రీరామ్‌రాహూల్ జువ్వాడి బృందం పాల్గొన్నారు.

# దోపిడీ ఘటనను రాజకీయం చేయడం తగదు

❑ కేంద్ర మంత్రి సంజయ్, బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు గంగుల, పాడి కౌశిక్‌కు వెలిచాల రాజేందర్ రావు హితవు..

❑ కాల్పుల ఘటనలో గాయపడ్డ బాధితులకు పరామర్శ.. పిఎంజె జ్యువెలర్స్ సందర్శన..



కరీంనగర్ బ్యూరో, మే 04 (జనంసాక్షి): కరీంనగర్ దోపిడీ కాల్పుల ఘటన పై బీఆర్ఎస్, బిజెపి నాయకులు రాజకీయం చేయడం తగదని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు సూచించారు. కేంద్ర మంత్రి బండి సంజయ్, బిఆర్ ఎస్ ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్, పాడి కౌశిక్ రెడ్డిఆపత్కాలంలో బాధితులకు అండగా నిల్వాల్సింది పోయి ప్రజల్లో అభద్రత భావం నెలకొనేలా రాజకీయం చేయడం తగదని మండిపడ్డారు. ప్రతిదీ రాజకీయం చేయడం బిఆర్ఎస్, బిజెపి నేతలకు అలవాటుగా మారిందని పేర్కొన్నారు. పీఎంజే జువెలర్స్ లో కాల్పుల ఘటనలో గాయపడి కరీంనగర్ లోని వెంకటాద్రి రెనే అపోలో ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న బాధితులను సోమవారం సాయంత్రం వెలిచాల రాజేంద్రరావు పరామర్శించారు. ఈ సందర్భంగా కాల్పుల ఘటనకు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా జ్యోతి నగర్ లోని పీఎంజే జ్యువెలర్స్ ను సందర్శించి నిర్వాహకులతో మాట్లాడారు. ఘటన ఏవిధంగా జరిగింది అనే అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. అభరణాల చోరీపై ఆరా తీశారు ఈ సందర్భంగా మీడియాతో రాజేంద్రరావు మాట్లాడుతూ... కరీంనగర్లో జరిగిన దోపిడీ కాల్పుల ఘటన పై బిఆర్ఎస్ బిజెపి నేతలు రాజకీయం చేయడం రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు చేయడం సరైనది కాదన్నారు. కరీంనగర్లో శాంతిభద్రతల పరిరక్షణకు డైనమిక్ సిపి గౌస్ ఆలం పోలీస్ అధికారులు నిత్యం ప్రత్యేకంగా కృషి చేస్తున్నారని తెలిపారు. దోపిడీ కాల్పుల ఘటన జరిగిన వెంటనే స్పందించి సిపి తక్షణం చర్యలు తీసుకున్నారని చెప్పారు. పోలీస్ కమిషనర్, ఏసీపీ, సీఐతో తాను మాట్లాడానని తెలిపారు.క్లూస్ టీమ్స్, ఫోరెన్సిక్ నిపుణులను రంగంలోకి దించి విచారణ ముమ్మరం చేశారని జిల్లా వ్యాప్తంగా గాలింపులు తనిఖీలు చేపట్టారని పేర్కొన్నారు. దుండగులు ఎక్కడివారైనా పోలీసులు వారిని పట్టుకుని కఠినంగా శిక్షిస్తారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం బెస్ట్ పోలింగ్ సింగుతో శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తున్నదని తెలిపారు. గాయపడ్డ బాధితుల ఆసుపత్రి ఖర్చులు తాను భరిస్తానని వారి ఆరోగ్యం కుదుటపడిన తర్వాత వారి ఇంటికి వెళ్లి మరోసారి పరామర్శిస్తానని రాజేందర్ పేర్కొన్నారు. కరీంనగర్లో వ్యాపారులు ఎలాంటి భయాందోళన చెందవద్దని రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ యంత్రాంగం ఇలాంటి వ్యవహారాలపై ఉక్కు పాదం మోపుతుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు చాలా బాగా ఉన్నాయని కరీంనగర్ ప్రజలు ఎలాంటి ఆందోళన చెందవద్దని ధైర్యంగా ఉండాలని రాజేందర్ రావు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు ఆకుల నర్మదా నర్సన్న, గుమ్మడి రాజకుమార్, ఆకుల నందిని ఉదయ్, భాస్కర్ నాయక్, కాంతాల జగన్ రెడ్డి, ఇక్రమ్ సికిందర్, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు శ్రావణ్ నాయక్, కాంగ్రెస్ నాయకులు గంట కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.





## శ్రీరామనగర్‌లో పబ్లిక్ బోర్‌వెల్ ప్రారంభం

## కాలనీవాసుల హామీ నెరవేర్చిన ఎమ్మెల్యే

సుల్తానాబాద్,మే 04(జనంసాక్షి) : పట్టణంలోని తొమ్మిదో వార్డు శ్రీరామనగర్ ప్రాంతంలో ప్రజల తాగునీటి సమస్యను పరిష్కరించే దిశగా ఏర్పాటు చేసిన పబ్లిక్ బోర్‌వెల్‌ను ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే విజయ రమణారావు ప్రారంభించారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ పట్టణంలోని ప్రతి వార్డులో తాగునీటి సమస్యలు పూర్తిగా పరిష్కరించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రజలకు అవసరమైన ప్రాథమిక సౌకర్యాలను అందించడం తమ ముఖ్య లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ప్రకాష్ రావు మాజీ సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్ మార్కెట్ డైరెక్టర్ అప్పాల తిరుమల మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ కౌన్సిలర్,తొర్రి కొండ ప్రభాకర్ మెంగాని శ్రీనివాస్,తో పాటు అధికారులు,స్థానిక నాయకులు,ప్రాంతీయ ప్రజలు పాల్గొన్నారు. ప్రజలు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.



## అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ కు పది గుంటల స్థలం కేటాయించాలని తహసిల్దార్ కు వినతిపత్రం

సుల్తానాబాద్,మే 04(జనంసాక్షి) : డా. బీ ఆర్ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో సోమవారం సుల్తానాబాద్ తహసిల్దార్ ఎండి బషిరుద్దీన్ కు వినతిపత్రం అందజేశారు. సుల్తానాబాద్ పట్టణంలోని సుభాష్‌నగర్ లో ఉన్న 779 సర్వే నెంబర్లు గల ప్రభుత్వ భూమి లో అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కొరకు 10 గుంటల భూమి ని కేటాయించాలని వినతి పత్రంలో కోరారు.దానికి తహసిల్దార్ ఎండి బషీరుద్దీన్ సానుకూలంగా స్పందించి, త్వరలోనే సర్వే నిర్వహించి భూమి కేటాయించే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చినట్లు వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షులు ఆరేపల్లి రాహుల్,ఆరెపల్లి రాకేష్,మాజీ వార్డు సభ్యులు ఆరేపల్లి ఇలారావు,న్యాతరి మోహన్,ఆరెపల్లి రాయమల్లు,చిలుముల ప్రదీప్,ఆరెపల్లి రితీష్,తదితరులు పాల్గొన్నారు.

## అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

## కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పోషణకు వేధిస్తున్న ఇద్దరు కుమారులు కోడలి పై చర్య తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా సంక్షేమ అధికారిగా రాస్తూ వెంటనే అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు .పెద్దపల్లి పట్టణానికి చెందిన జి సుమలత తనకు జీవనోపాధి కింద ఏదైనా ఉపాధి చూపించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా వారధి సొసైటీ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక చట్టాలను వినియోగించుకోవాలి - జడ్జి దుర్గం గణేశ్

సుల్తానాబాద్,మే 04(జనంసాక్షి) : ప్రతి కార్మికుడు కార్మిక చట్టాలను వినియోగించుకోవాలని సుల్తానాబాద్ జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేశ్ అన్నారు.మేడే వారోత్సవాల్లో భాగంగా సోమవారం మండల న్యాయ సేవాధికారా సంస్థ ఆధ్వర్యంలో స్థానిక కోర్టు ఆవరణలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా జడ్జి గణేష్ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులతో పాటు ఇతర కార్మికులు తప్పనిసరిగా కార్మిక గుర్తింపు కార్డులు కలిగి ఉండాలని సూచించారు. ఈ గుర్తింపు కార్డు లతో కార్మికులకు కేంద్ర ప్రభుత్వం ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తుందని తెలిపారు. పలువురు న్యాయవాదుల కార్మిక చట్టాల గురించి వివరించారు.అనంతరం సీనియర్ కార్మికున్ని జడ్జి గణేష్ శాలువతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వోద్నాల రవీందర్, ప్రధాన కార్యదర్శి అవునూరి సత్యనారాయణ, ఏజీపీ దూడం ఆంజనేయులు,న్యాయవాదులు పబ్బతి లక్ష్మి కాంతారెడ్డి, టీకే సత్యనారాయణ,కోడం అజయ్, సామల రాజేంద్ర ప్రసాద్,చీకటి సంతోష్, వడ్లకొండ రవికిరణ్,వేముల స్నేహ,కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.




# స్వాములకు భిక్ష వడ్డించిన ఎమ్మెల్యే విజయ రమణారావు

ఎలిగేడు,మే 04(జనంసాక్షి) : ఎలిగేడు మండల కేంద్రంలోని రామాలయంలో హనుమాన్ దీక్ష స్వాములతో కలిసి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం తెలంగాణ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయ రమణారావు హనుమాన్ దీక్ష స్వాములకు భిక్షను వడ్డించారు.ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే విజయ రమణరావు సుఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సామ రాజేశ్వర్ రెడ్డి,దుగ్యల సంతోష్ రావు,పలు గ్రామాల సర్పంచ్ లు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,హనుమాన్ దీక్ష స్వాములు, తదితరులున్నారు.





# బిలీవర్స్ క్రికెట్ పోటీలు షురూ!

## ప్రారంభమైన బిలీవర్స్ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్



**ఎల్లారెడ్డిపేట, మే 04, (జనంసాక్షి) :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళశాల క్రీడా మైదానంలో క్రిస్టియన్ బిలీవర్స్ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ డి రాజేష్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం ప్రారంభించారు. కోనరావుపేట డేవిడ్ వారియర్స్ వర్సెస్ గొల్లపల్లి, రెండవ మ్యాచ్ కోనరావుపేట గ్రేస్ వర్కర్స్ వర్సెస్ కోనరావుపేట గ్రేస్ టీం విజయం సాధించింది. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ క్రీడాలు స్నేహ భావం పెంపొందించేందుకు ఎంతగానో దోహద పడుతాయని అన్నారు. జిల్లాలో మొట్టమొదటి సారి గా క్రిస్టియన్ బిలీవర్స్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిం చడం అభినందనీయమని వివిధ పార్టీల నాయకులు అన్నారు. ది రాజేష్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం కూడా ఇలాగే క్రీడలు జరిపించాలని పలువురు పాస్టర్లు కోరారు. ఈ కార్యక్రమంలో రాజేష్ ఫౌండేషన్ చైర్మన్ రాజేష్, ఎల్లారెడ్డిపేట మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎనగందుల నరిసింహులు, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, మార్కెట్ కమిటి చైర్మన్ సాబేర బేగం గౌస్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య, పాస్టర్స్ జిల్లా అధ్యక్షుడు జీవన్ ఇండియా, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, జిల్లా రెడ్డి సం ఘం అధ్యక్షుడు గుండారపు కృష్ణారెడ్డి, గుండాడి రాంరెడ్డి, మార్కెట్ కమిటి వైస్ డైరెక్టర్ శ్రీనివాస్ యాదవ్, ఉపసర్పంచ్‌లు బాల్‌రెడ్డి, కొర్రి అనిల్ కుమార్, పాస్టర్లు అబ్రహం, ఏసుదాస్ మధుబాబు, దేవరాజు, ప్రభుదాస్, నతానియల్, జోసెఫ్, దేవనందు, ఆర్గనైజర్లు కులేరి కిషోర్ కుమార్, దీప్తి కుమార్, శేఖర్, దానియేల్, సింగారం మధులు పాల్గొన్నారు.

# పైరవీలకు తావు లేకుండా ఇందిరమ్మ బిల్లులు మంజూరు

## యుద్ధ ప్రాతిపదికన ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకోవాలి..

## బొమ్మనపల్లిలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి..



**చిగురుమామిడి మే04(జనంసాక్షి):** కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎలాంటి పైరవీలకు తావు లేకుండా పార్టీలకతీతంగా, అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని,అవినీతి అక్రమాలకుచోటు లేకుండా బిల్లులు మంజూరు చేస్తున్నామని హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి తెలిపారు.సోమవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు పులి లత దేవేందర్ దేవేందర్ ఇంటి గృహప్రవేశానికి చైర్మన్ తిరుపతి రెడ్డి,సర్పంచ్ కొంకట మౌనిక లు హాజరై రిబ్బన్ కట్ చేసి గృహప్రవేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు వచ్చిన లబ్ధిదారులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసుకోని ప్రభుత్వం ఇచ్చే ఐదు లక్షల రూపాయల ప్రోత్సాహకాన్ని పొందాలని,రెండవ విడుతలో భాగంగా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని అధైర్యపడవద్దన్నారు.అనంతరం లబ్ధిదారులకు శాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలిపారు.ఎన్నో సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న తమ సొంత ఇంటి కల కాంగ్రెస్ ప్రభుత్వంలో నెరవేరిందని,సీఎం రేవంత్ రెడ్డికి,మంత్రి పొన్నం ప్రభాకర్ కు రుణపడి ఉంటామని లబ్ధిదారులు చెప్పారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొంకట మౌనిక చక్రధారి,రేకొండ సర్పంచ్ అల్లెపు సంపత్,డిసిసి ఉపాధ్యక్షులు గీకురు రవీందర్,డీసీసీ కార్యదర్శి బడుకోలు దేవేందర్ రెడ్డి,డీసీసీ కార్యదర్శి సాంబారి బాబు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు చిట్టుమల్ల రవీందర్,ఐరెడ్డి సత్యనారాయణ రెడ్డి,దోమ శ్రీనివాస్ రెడ్డి, వార్డు సభ్యుడు అందే సంపత్,గ్రామ శాఖ అధ్యక్షుడు మాచమల్ల రమణయ్య,మడమడకల, రాజిరెడ్డి,మిట్టపల్లి ఆదర్శ్, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




# ప్రమాద ఘటన స్థలాన్ని పరిశీలించిన ట్రాఫిక్ సీఐ

**గోదావరిఖని, జనంసాక్షి:** స్థానిక ఎఫ్‌సీఐ-ఎక్స్ రోడ్ నుంచి ఆర్ఎఫ్‌సీఎల్ వెళ్లె మార్గంలో రామగుండం ట్రాఫిక్ సిఐ బి. రాజేశ్వరరావు సోమవారం పరి శీలించారు. ప్రగతినగర్‌లో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాద ప్రదే శాన్ని నిషితంగా పరిశీలన చేశారు.ట్రాఫిక్ సంబంధించిన సూచనలు..బోర్డులు ఏర్పాటు చేశారు.ప్రజలు.. వాహనదారులు ముఖ్యంగా టూ వీలర్ వాహనదారులు హెల్మెట్ ధరించాలని, వాహనాన్ని అతివేగంగా నడపరాదని,ఫోర్ వీలర్ వాహనదారులు సీట్ బెల్టు తప్పనిసరిగా ధరించాలన్నారు.వాహనానికి సంబంధించిన అన్ని పత్రాలు కలిగి ఉండాలని సీఐ రాజేశ్వర్‌రావు సూచించారు.మద్యం సేవించి వాహనం నడపరాదని, ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ హరిశేఖర్,ట్రాఫిక్ సిబ్బంది ఉన్నారు.

# దొంగలను వదిలే ప్రసక్తే లేదు

- పి.ఎం.జె, జూవెల్లెరి షాపులోని ఘటన స్థలాన్ని పరిశీలించి, బాధితులను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు
- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యేలు మేడిపల్లి సత్యం, కావ్వంపల్లి సత్యనారాయణ



**కరీంనగర్ బ్యూరో, మే 04 (జనంసాక్షి):** కరీంనగర్ లోని పి.ఎం.జె జువెల్లరీ షాపులో ఆదివారం రోజు దోపిడీ జరిగిన ప్రాంతాన్ని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, మేడిపల్లి సత్యం, కవ్వంపల్లి సత్యనారాయణ కాంగ్రెస్ నాయకులతో కలిసి సంఘటన జరిగిన ప్రాంతాన్ని పరిశీలించి, సిబ్బందిని, పోలీసులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించి ధైర్యం చెప్పారు. బాధితులకు సరైన చికిత్స అందించాలని డాక్టర్లను కోరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ... పిఎంజె జ్యువెలరీ షాపులో దుండగులు జరిపిన కాల్పుల్లో జువెల్లరీ సిబ్బంది గాయపడటం దురదృష్టకరం, ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకోవడం జరిగిందని, అవసరమైతే మెరుగైన వైద్యం కోసం హైదరాబాదు నగరానికి తరలిస్తామని, దొంగలను ఎదిరించి పోరాడిన సిబ్బందికి మనోధైర్యం ఇవ్వడం పోయి బి.ఆర్.ఎస్ పార్టీకి చెందిన గంగుల కమలాకర్, పాడి కౌశిక్ రెడ్డిలు దీన్ని రాజకీయ కోణంలో చూస్తూ మాట్లాడుతున్నారని, పోలీస్ శాఖ ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసే విధంగా మాట్లాడుతున్నారని, దీన్ని ముక్తకంఠంతో ఖండిస్తున్నామన్నారు. ప్రతిపక్షాలు దొంగలను పట్టించడానికి తగిన సలహాలు, సూచనలు ఇవ్వడం పోయి వ్యంగంగా మాట్లాడుతున్నారని, ప్రజా పాలన ప్రభుత్వం వచ్చిన తర్వాత రేవంత్ రెడ్డి, డ్రగ్స్ కల్చర్, పబ్బు కల్చర్, గంజాయి లాంటి వాటిపై ఈగల్ ను తీసుకువచ్చి ఉక్కు పాదం మోపారన్నారు. బి.ఆర్.ఎస్ ప్రభుత్వ హయాంలో వామన్ రావు దంపతులను నడిరోడ్డుపై చంపిన దిక్కులేదని, దిశాలాంటి ఎన్నో కేసులు జరిగినాయి. పి.ఎం.జె, సంఘటన కేసులో పోలీసులకు సమాచారం వచ్చిన 5 నుండి 10 నిమిషాల్లో ఘటన స్థలానికి చేరుకొని వెంటనే సి.సి ఫుటేజ్ చూసి తగిన చర్యలు చేపడుతూ, పలు పోలీసు బృందాలను నలుదిక్కుల పంపడం జరిగిందని, దుండగులను తప్పకుండా పట్టుకొని, నగలను రికవరీ చేయడం జరుగుతుందని , ఆర్టీసీ సమ్మెను ప్రభుత్వం మూడు రోజుల్లో విరమింప చేస్తే బి.ఆర్.ఎస్ పార్టీ వాళ్లు తట్టుకోలేకపోతున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బందిపోటు దొంగలను వెంటనే అరెస్టు చేయాలని ఆదేశాలు ఇచ్చారని త్వరలోనే పోలీసులు వారిని పట్టుకుంటారన్నారు. మేడిపల్లి సత్యం మాట్లాడుతూ... పి.ఎం.జే జ్యువెలరీ షాపులో బందిపోటు దొంగలు సొత్తును దోచుకు వెళ్లే క్రమంలో సిబ్బందిపై కాల్పులు జరపడం చాలా బాధాకరం, విచారకరం. ఇలాంటి సమయంలో పార్టీలు సంయమనంగా ఉండి బాధితులకు అండగా ఉండాల్సింది పోయి, బాధ్యతగల ప్రతిపక్ష పార్టీకి చెందిన బి.ఆర్.ఎస్ శాసనసభ్యులు ప్రజలను



ఆందోళనకు గురి చేసేలా వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు. కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ... పి.ఎం.జె జ్యువెల్లరీ ఘటనలో పోలీసులకు సమాచారం వచ్చిన వెంటనే ఘటన స్థలానికి చేరుకొని ట్రేస్ చేస్తూ దొంగల కోసం గాలిస్తున్నారని, సిపి సమర్థవంతంగా పనిచేయడం వల్లనే క్లూస్ టీం రంగంలోకి దిగి, పోలీసు బృందాలను వివిధ రాష్ట్రాలకు పంపడం జరిగిందని, ఈ సంఘటనకు ముఖ్యమంత్రి బాధ్యత వహించాలని గంగుల కమలాకర్ అంటున్నారని, ఇదేం అంతర్జాతీయ సమస్య కాదు, బి.ఆర్.ఎస్ వారు అవాకులు చెవాకులు పేలి, మా ముఖ్యమంత్రిని ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం మంచిది కాదని, కౌశిక్ రెడ్డి గంగుల కమలాకర్ కు తెలియజేస్తున్నామని,కాంగ్రెస్ ప్రభుత్వ రెండున్నర సంవత్సరాల కాలంలో లా అండ్ ఆర్డర్ ను సమర్థవంతంగా నిర్వహిస్తూ ఎలాంటి అరాచకాలు లేకుండా పాలన సాగిస్తుందని, గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందిస్తూ, వారు త్వరగా కోలుకోవాలని అన్నారు.పి.ఎం.జె, జూవెల్లెరి షాపులోని ఘటన స్థలాన్ని పరిశీలించి, బాధితులను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్, కరీంనగర్ సిపి గౌస్ ఆలం తదితరులు ఉన్నారు.

# విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యంతో మరోసారి షార్ట్ సర్క్యూట్..

- వ్యవసాయ పొలాల వద్ద లూజు లైన్లను సరి చేయకుండా నిర్లక్ష్యం..
- బాధిత రైతులను పరామర్శించిన సర్పంచ్ కొంకట మౌనిక..

**చిగురుమామిడి మే 04 (జనంసాక్షి):** వ్యవసాయ పొలాల్లో ప్రమాదకరంగా ఉన్న లూజు లైన్లను సరిచేయాలని పలుమార్లు విన్నవించుకున్న విద్యుత్ శాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో మరోసారి షార్ట్ సర్క్యూట్ జరిగి పశుగ్రాసం, గడ్డి కట్టలు నష్టపోవడం జరిగిందని భాదిత రైతులు బొమ్మనపల్లి గ్రామ సర్పంచ్ కొంకట మౌనిక ముందు సోమవారం తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. బొమ్మనపల్లి గ్రామానికి చెందిన ముత్యాల కొమురయ్య అనే రైతు వ్యవసాయ పొలంలో లూజ్ లైన్లతో గతంలో ప్రమాదం సంభవించి 500గడ్డి కట్టలు, గుడిసె,రెండు ఆవులు నష్టపోయామని ఆదుకోవాలని తాసిల్దార్ కు వినతిపత్రం ఇస్తే ఇప్పటివరకు నష్టపరిహారం ఇవ్వలేదని రైతులు తెలిపారు. ప్రమాదం జరిగిన తీరును పరిశీలించిన అనంతరం సర్పంచ్ మౌనిక మాట్లాడుతూ గ్రామంలో ఎక్కడైనా లూజు లైన్లు ఉంటే ప్రాణ నష్టం,ఆస్తి నష్టం జరగకముందే వెంటనే సరి చేయాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. బాధిత రైతులను ప్రభుత్వం ఆదుకునేలా మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టి తీసుకెళ్తానని సర్పంచ్ వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రేకొండ సర్పంచ్ అల్లెపు సంపత్, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి బదుకోలు దేవేందర్ రెడ్డి,ఏఈఓ అఖిల,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మాచమల్ల రమణయ్య,మడమడకల రాజిరెడ్డి,ప్రవీణ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.




## మైలారం లో దడపుట్టించిన ఘటన

### బాలుడి కిడ్నాప్ యత్నం భగ్నం, నిందితులు పరార్!



**సిరికొండ మే 4(జనంసాక్షి):** నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలం మైలారం గ్రామంలో సంచలనం రేపిన ఘటన వెలుగులోకి వచ్చింది. ఓ ఇంటి ఆవరణలో బాత్‌రూమ్‌లో స్నానం చేస్తున్న 12 ఏళ్ల బాలుడిని కిడ్నాప్ చేయడానికి కొందరు వ్యక్తులు ప్రయత్నించినట్టు సమాచారం. బాలుడి కేకలు విని అప్రమత్తమైన గ్రామస్థులు వెంటనే అక్కడికి చేరుకోగా, బాలుడిని గోడకు తోసి కొట్టినట్లు స్థానికులు చెబుతున్నారు. గ్రామస్థులు అక్కడికి చేరుకున్న వెంటనే కిడ్నాప్ యత్నం భగ్నమైంది. ఈ క్రమంలో ఘటనలో పాల్గొన్నట్లు అనుమానిస్తున్న హిజ్రాలు అక్కడి నుంచి పరారైనట్లు గ్రామస్థుల వాంగ్మూలం. నిందితులు ఎవరు, అసలు ఘటన వెనుక ఉన్న కారణాలపై ఇంకా స్పష్టత రావాల్సి ఉంది. ఈ ఘటనతో గ్రామంలో ఒక్కసారిగా భయాందోళనలు నెలకొన్నాయి. చిన్నారుల భద్రతపై తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సమాచారం అందుకున్న ౹ావి రామకృష్ణ సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరిస్తూ దర్యాప్తు ప్రారంభించినట్లు సమాచారం. నిందితుల కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. గ్రామంలోకి ఎవరైనా అనుమానస్పద వ్యక్తులు కనపడితే వెంటనే పోలీస్ లకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

## విదేశాల్లో ఉన్నా గ్రామాభివృద్ధికి చేయూత- దుబాయ్ శివాలయ కమిటీ సేవలు ప్రశంసనీయం

### శ్రీ రామలింగేశ్వర ఆలయంలో సేవా కార్యక్రమాలు - భక్తుల ప్రశంసలు

**సిరికొండ, మే 4 (జనంసాక్షి):** సిరికొండ మండలం చిన్న వాల్గొట్ గ్రామంలోని శ్రీ రామలింగేశ్వర దేవాలయంలో శ్రీ రామాంజనేయ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రతి నెల మొదటి సోమవారం అన్నసత్రం నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతోంది. ఆలయ ప్రాంగణం మరియు గుడి పరిసర ప్రాంతంలో సీసీ ఫ్లోరింగ్ ఏర్పాటు చేయాలనే ఉద్దేశంతో కమిటీ సభ్యులు దుబాయ్ శివాలయ కమిటీ అధ్యక్షుడు ఎల్లుల లస్మయ్య, క్యాషియర్ దడివే గణేష్ కార్యదర్శి తెనుగు దాస్ లను సంప్రదించారు. వారి సమన్వయంతో దుబాయ్ కమిటీ సభ్యులు శ్రీధర్ గౌడ్, స్వామి గౌడ్ తదితరులు సహకరించి, సుమారు రూ.2 లక్షల 90 వేల వ్యయంతో ఫ్లోరింగ్ పనులు పూర్తి చేయించారు. విదేశాల్లో ఉన్నప్పటికీ తమ స్వగ్రామ అభివృద్ధిపై మమకారం చూపుతూ, ఆలయ అభివృద్ధికి దాతృత్వంతో ముందుకు రావడం దుబాయ్ కమిటీ సభ్యుల సేవా భావానికి నిదర్శనంగా నిలుస్తోంది. "మేము ఎక్కడ ఉన్నా మా గ్రామం, మా దేవాలయం అభివృద్ధి చెందాలని కోరుకుంటాం. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలకు మేము ఎప్పుడూ సిద్ధంగా ఉంటాం" అని దుబాయ్ కమిటీ సభ్యులు తెలిపారు. మే నెల మొదటి సోమవారం సందర్భంగా నిర్వహించిన అన్నసత్రంలో గ్రామ ప్రజలు, అయ్యప్ప స్వామి భక్తులు, హనుమాన్ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దుబాయ్ శివాలయ కమిటీ మరియు శ్రీ రామాంజనేయ ఉత్సవ కమిటీ సభ్యుల సేవలను గ్రామస్థులు అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు.



## ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక రైతువారం కార్యక్రమాలు

**మల్లాపూర్, మే 04(జనంసాక్షి)** ముత్యంపేట్ చిట్టాపూర్ మొగిలిపేట్ కొత్తదామరాజు పల్లి మల్లాపూర్ రైతు వేదికలలోప్రజాపాలన ? ప్రగతి ప్రణాళిక లో భాగంగా నేల ఆరోగ్య పరిరక్షణ సమతుల్య ఎరువుల యాజమాన్యం. వినియోగదారులు కోరుకునే సన్న వరి రకాల సాగు ఉద్యాన పంటల సాగు, ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం పెరుగుదల మరియు ప్రత్యామ్నాయ పంటల సాగుపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు వైష్ణవి వినీత సంధ్య వంశీ గజానందు ఆత్మ చైర్మన్: వాకిటి భూమారెడ్డిసర్పంచ్లు:- సంపతి శంకరమ్మ ఏగ్యారపు లింబాద్రి గోల్కొండ కల రమేష్ఉపసర్పంచ్:- బాలసాని ప్రణయ్ గౌడ్ఆత్మ కమిటీ మెంబర్ :- గడ్డం లింగారెడ్డికృషి సఖీలు: రాజిత, సాహితిసాయిల్ హెల్త్ వాలంటీర్: వినయ రైతులు: ఇట్టిడి శంకర్,కొత్తపల్లి రాజేందర్,కంది బుచ్చిరెడ్డి,కొత్తపల్లి రాజారెడ్డి,చిన్నారెడ్డి,రాజారెడ్డిరొండ్ల రాజారెడ్డి, పారకాల కిరణ్ కుమార్, మామిడి రాజశేఖర్, వెంకట్ రెడ్డి, జీవన్, రాజ నర్సయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.










## విద్యార్థుల ప్రతిభకు కలెక్టర్ అభినందనలు

### నిజామాబాద్ జిల్లాలో పదవ తరగతి ఫలితాల్లో మెరిసిన జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు

**నిజామాబాద్, నిజామాబాద్ సిటీ మే 4 (జనంసాక్షి):** నిజామాబాద్ జిల్లా పదవ తరగతి ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనబరిచిన జడ్పీహెచ్ఎస్ విద్యార్థులను జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. 582 మార్కులు సాధించి జిల్లా స్థాయిలో టాప్ స్థానాన్ని అందుకున్న విద్యార్థిని సుదీప్తితో పాటు, 550 పైగా మార్కులు సాధించిన పలువురు విద్యార్థులను కూడా కలెక్టర్ ఇలా త్రిపాఠి ప్రశంసించారు. ఈ సందర్భంగా విద్యార్థుల కృషి, పట్టుదల, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం కలిసి మంచి ఫలితాలు సాధించేందుకు దోహదపడ్డాయని కలెక్టర్ పేర్కొన్నారు. విద్యార్థులు భవిష్యత్తులో మరింత ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని కృషి చేయాలని సూచించారు. జిల్లాలోని 107 ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారని, ఈ ఫలితాలు ప్రభుత్వ పాఠశాలల ప్రమాణాలను చాటుతున్నాయని తెలిపారు. విద్యార్థుల విజయంతో జిల్లా గర్వపడుతున్నదని, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.






## ఆదర్శ పాఠశాల పదవ తరగతి టాపర్స్‌కు సన్మానం..

మల్లాపూర్,మే04 (జనంసాక్షి)

మల్లాపూర్ ఆదర్శ పాఠశాల పదవ తరగతి టాపర్స్ సెవ్వ రిశ్వంత్ 570,బొక్కల చరణ్య 568,ఊరేడి హరిణి 559, గొట్టి పడుత వైష్ణవి 542లను శ్రీ సరస్వతి విద్యాలయం కరస్పాండెంట్ సిరిపురం రవీందర్ ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సిరిపురం రవీందర్ మాట్లాడుతూ ఇటీవలే ఆదర్శ పాఠశాల లో టాపర్స్ గా నిలిచిన ఈ విద్యార్థినీ,విద్యార్థులు నర్సరీ నుండి పదవ తరగతి వరకు శ్రీ సరస్వతి విద్యాలయం లోనే విద్యను అభ్యసించారని, వీరంతా ఇంకా పై చదువులు చదివి, ఉన్నత శిఖరాలకు చేరుకొని కుటుంబాలకు, గ్రామానికి,పాఠశాలకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ తోట రవీందర్,డైరెక్టర్ వినోద్,సామాజిక కార్యకర్త ఏనుగు వెంకట్ రెడ్డి,పెరుమాండ్ల రాజేందర్ గౌడ్,బొక్కల నాగరాజు, గొట్టిపడుత రమేష్ గౌడ్, సుంచుల చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## మినార్ పల్లి మాజీ సర్పంచ్ మృతి

బోధన్, మే 4 (జనంసాక్షి) :



బోధన్ మండలం మినార్ పల్లి గ్రామ మాజీ సర్పంచ్ మూడు హీరా బాయి ( 75 ) సోమవారం అనారోగ్యంతో మృతిచెందారు. గత కొన్ని నెలలుగా అనారోగ్యంతో బాధపడుతున్న మాజీ సర్పంచ్ మూడు హీరాబాయి సోమవారం తుది శ్వాస విడిచారు. తమ పదవీకాలంలో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టి ప్రజల అభిమానాన్ని చూరగొన్న మాజీ సర్పంచ్ లేరనే లోటును గ్రామస్తులు జీర్ణించుకోలేకపోతున్నారు. కాగా ప్రస్తుతం సైతం మాజీ సర్పంచ్ కుమారుడు మూడ్ తారాచంద్ భార్య మూడ్ పద్మ ఇటీవల జరిగిన ఎన్నికలలో సర్పంచ్ గా విజయం సాధించారు. మూడ్ తారాచంద్ టీ న్యూస్ రిపోర్టర్ గా కొనసాగుతున్నారు.

### గంభీరావుపేట కు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో పాటు పలువురు మంత్రులు రాక..

గంభీరావుపేట మే 04 (జనంసాక్షి)

రాజన్న సిరిసిల్ల జిల్లాగంభీరావ ్పేట. మండల కేంద్రంలో బయోస్ట్రాటమ్ ప్రైవేట్ కంపెనీ ఏర్పాటు చేసిన బయో గ్యాస్ ప్లాంట్‌ను మంత్రులతో కలిసి భట్టి ప్రారంభించనున్నారు. అనంతరం మండల కేంద్రంలోని కేజీ టు పీజీ ఇన్స్టిట్యూషన్‌లో అభివృద్ధి పనులపై డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, దుద్దిల్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు. మంత్రుల పర్యటన నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లను జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే స్వయంగా పరిశీలించారు. హెలిప్యాడ్, భూమి పూజ, సమీక్ష సమావేశ స్థలాలను తనిఖీ చేసి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసులకు ఆదేశించారు. ఎస్పీ వెంట మాజీ ఎమ్మెల్యే కార్యక్రమ నిర్వాహకులు కటుకం మృత్యుంజయం డిఎస్పీ నాగేంద్ర చారి, ఎల్లారెడ్డిపేట సి.ఐ వెంకటేష్, స్పెషల్ బ్రాంచ్ సి.ఐ రవి, ఆర్.ఐ లు మధుకర్, రమేష్, ఎస్.ఐ అనిల్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు. పర్ష హన్మండ్లు స్థానిక సర్పంచ్ మల్లుగారి పద్మ నర్సాగౌడ్ తాసిల్దార్ మారుతి రెడ్డి ఎంపీడీవో రాజేందర్. మాజీ ఉపసర్పంచ్ బాలయ్య కూర సురేష్ పటేల్. సిబ్బంది పాల్గొన్నారు.



# సాలంపాడులో ఇళ్ల స్థలాలను పరిశీలించిన ఎంపీడీవో

## సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించాలని సర్పంచ్ వినతి

బోధన్, మే 4 ( జనంసాక్షి ) :

సాలూరు మండలం సాలంపాడు గ్రామంలో ఎన్నో ఏళ్ల నుండి పరిష్కారంకు నోచుకోని ఇళ్లస్థలాలకు శాశ్వత పరిష్కారం చూపించాలని గ్రామ సర్పంచ్ నర్మదా సంతోష్ రెడ్డి కోరారు. ఏ మేరకు సోమవారం సాలూరు ఎంపీడీవో శ్రీనివాస్ గ్రామంలో ఇళ్ల స్థలాలను పరిశీలించడంతోపాటు విద్యుత్ సమస్యను చెరువులో జరుగుతున్న ఉపాధి హామీ పథకం పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నర్మదా సంతోష్ రెడ్డి మాట్లాడుతూ, గత పది సంవత్సరాల నుండి నాలుగు ఎకరాల స్థలంలో 71 ప్లాట్లను గుర్తించడం జరిగిందని అయితే అందులో ఎవరికి ఇష్టం వచ్చినట్లు వారు ఇళ్లను నిర్మించుకోవడం జరిగిందన్నారు. గ్రామపంచాయతీ అనుమతి లేకపోవడంతో పాటు రెవెన్యూ అధికారులు సైతం ఎలాంటి అనుమతి ఇవ్వలేదని అయినప్పటికీ అందులో ఇండ్లను నిర్మించుకోవడం జరిగిందన్నారు. అందువల్ల రెవెన్యూ అధికారులు స్పందించి వెంటనే ఇళ్ల స్థలాలకు సంబంధించి సర్వే నిర్వహించి ప్లాట్లను గుర్తించి అర్హులైన వారికే ప్లాట్లను కేటాయించాలని ఎంపీడీవో ను కోరారు. అలాగే గ్రామంలో విద్యుత్ తీగలు ఇంటిపై నుండి వెళ్తున్నాయని వాటిని సైతం సరిచేయాలని సర్పంచ్ విద్యుత్ అధికారులను కోరారు. ఎంపీడీవో తో పాటు గ్రామ



కార్యదర్శి గొట్టుముక్కల హరిత, మాజీ సహకార సంఘం కార్యదర్శి బసవంతరావు తదితరులు ఉన్నారు.

## నేడు ఉప ముఖ్యమంత్రి బట్టి బట్టి విక్రమార్క రాక

### బయో గ్యాస్కు భూమి పూజ కు హాజరుకానున్న మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, తుమ్మల నాగేశ్వరరావు, వడ్లూరిలక్ష్మణ్, ఆది శ్రీనివాస్

గంభీరావుపేట మే 4 ( జనంసాక్షి);



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంకు ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క చేతుల మీదుగా బయోస్ట్రాటం కు భూమి పూజ కార్యక్రమంలో సిరిసిల్ల నియోజకవర్గం లోని సబండ వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయండి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ రాష్ట్ర సీనియర్ అధికార ప్రతినిధి కాంగ్రెస్ కమిటీ ప్రతినిధి కరీంనగర్ ఉమ్మడి జిల్లా ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే బయో స్ట్రాటం టెక్నికాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్ ఽ స్ట్రా టేజిక్ అడ్వైజర్ కటకం మృత్యుంజయం ఆధ్వర్యంలో గంభీరావుపేట మండల కేంద్రం లోని పంతులు తోటలో నిర్వహించే బయో స్ట్రాటం టెక్నికాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్కు మంగళవారం రోజున, ఉదయం 10:00 గంటలకు ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క ముఖ్య అతిథులుగా మంత్రులు పాల్గొని భూమి పూజ చేస్తారని ఇట్టి కార్యక్రమంలో సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గంలోని సబండ వర్గాల ప్రజలందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. గంభీరావుపేట మండల కేంద్రంలోని పంతులు తోటలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాజన్న జిల్లా ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ మాట్లాడుతూ సిరిసిల్ల ప్రాంత రైతులకు మహిళలకు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడే ఈ బయోగ్యాస్ ప్లాంట్ భూమి పూజ చేసే కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కతో పాటు రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు పొన్నం ప్రభాకర్ దుద్దిల్ల శ్రీధర్ బాబు అట్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చొప్పదండి శాసనసభ్యులు కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మేడిపల్లి సత్యం రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు మాన కొండూరు శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ సర్పంచ్ మల్లుగారి పద్మ నర్సా గౌడ్ , కలెక్టర్ శ్రీమతి గరిమ అగర్వాల్ గౌరిశెట్టి మునిందర్ హాజరవుతారని ఈ కార్యక్రమంలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని సంగీతం శ్రీనివాస్ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు దత్తాద్రి గౌడ్. ప్రధాన కార్యదర్శి గిరిధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పర్శ హన్మండ్లు.మాజీ జెడ్పిటిసి సభ్యులు మల్లుగారి నర్సాగౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజవీర్ వెంకటి రమేష్ తదితరులు పాల్గొన్నారు,

## ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా రైతు వారోత్సవం

### వ్యవసాయ విస్తరణ అధికారి ప్రశాంత్

సైదాపూర్ మే 4 (జనంసాక్షి)



సైదాపూర్ ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రైతు వారోత్సవం కార్యక్రమాన్ని మండలం లోని వెన్నంపల్లి రైతు వేదికలో నిర్వహించారు. వ్యవసాయ విస్తరణ అధికారి ప్రశాంత్ మాట్లాడుతూ నేల ఆరోగ్య పరిరక్షణ,సమతుల ఎరువుల వినియోగం,సహజ వ్యవసాయం,నాణ్యమైన విత్తనాల వినియోగం,పంట రుణాలు,వ్యవసాయ యాంత్రీకరణ, నానో యూరియా ఉపయోగించే విధానం,ఉపయోగాలు, వరి,పత్తిలో మేలైన విత్తన రకాల ఎంపిక వంటి అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో వెన్నంపల్లి పి.ఎ.సి.ఎస్ సెకరేటరీ చెల్మల మల్లారెడ్డి వెన్నంపల్లి,ఆరెపల్లి,సోమారం,గర్రపల్లి సర్పంచులు చిరంజీవి, లావణ్య, అనిత,శ్రీకాంత్,రైతులు తదితరులు పాల్గొన్నారు.



## ఉల్లాస్ - అమ్మకు అక్షరమాల కార్యక్రమంపై మహిళా సమాఖ్య సభ్యులకు శిక్షణ

బోధన్, మే 4 (జనంసాక్షి) :

బోధన్ పట్టణంలోని మహిళా సమాఖ్య మెప్మా కార్యాలయంలో 'ఉల్లాస్ - అమ్మకు అక్షరమాల' వయోజన విద్య కార్యక్రమంపై అవగాహన మరియు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలోని మహిళా సమాఖ్య పదాధికారులకు, మెప్మా ఆర్పీలకు సి.ఆర్.పిల చేత శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా అడల్ట్ ఎడ్యుకేషన్ జిల్లా కో ఆర్డినేటర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, చదువుకు వయస్సుతో సంబంధం లేదని, అక్షరాస్యత లేని ప్రతి మహిళను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే 'ఉల్లాస్' కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. ముఖ్యంగా సంఘాల్లోని తల్లులు, వయోజన మహిళలు కనీసం తమ పేరు రాయడం, సంతకం చేయడం మరియు ప్రాథమిక గణితాన్ని నేర్చుకునేలా ఈ అక్షరమాల కార్యక్రమం రూపొందించబడిందని వివరించారు.సీఆర్పీలు అనురాధ, వనిత వయోజన విద్య యొక్క ప్రాముఖ్యత మరియు సామాజిక అవశ్యకత గురించి తెలిపినారు. ప్రభుత్వ లక్ష్యం ప్రకారం వంద శాతం అక్షరాస్యత సాధించడంలో మహిళా సమాఖ్య సభ్యులు కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ మహిళా సమాఖ్య పదాధికారులు, ఆర్పీలు, మెప్మా టీఎంసీ శ్రీనివాస్, సీవో శ్రీనివాస్ పాల్గొన్నారు. తమ పరిధిలోని నిరక్షరాస్యులైన మహిళలందరినీ ఈ కార్యక్రమం ద్వారా విద్యావంతులను చేస్తామని సభ్యులు ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు.

## భక్తిశ్రద్ధలతో విగ్రహాల ప్రతిష్ఠాపన

### ఆలయాల ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

బోయినిపల్లి, మే 04 (జనం సాక్షి)



ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని చొప్పదండి ఎమ్మెల్యే, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మేడిపల్లి సత్యం అన్నారు. మండలంలోని కొదురుపాక గ్రామంలో నూతనంగా నిర్మించిన వేణుగోపాలస్వామి, ఆంజనేయస్వామి, రాజరాజేశ్వర స్వామి ఆలయాల విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ముందుగా ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యేకు అర్చకులు, గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా శాస్త్రోక్తంగా నిర్వహించిన ప్రత్యేక పూజల్లో ఆయన పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామంలో ఒకే చోట మూడు ఆలయాలను నిర్మించడం అభినందనీయమన్నారు. ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆ దేవుళ్లను ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు గ్రామ ప్రజలు,భక్తులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.